



నేటి దినపత్రిక
# సూర్య
www.suryaa.com

కరీంనగర్
పెద్దపల్లి, జగిత్యాల, రాజన్నసిరిసిల్ల

సోమవారం 19 మే 2025 | 11 పేజీలు


# ఎన్నికలు జరగవు...
# నిధులు రావు




- పల్లెల్లో పడకేసిన పంచాయతీల పాలన
- కుంటుపడ్డ మౌళిక వసతులు, అభివృద్ధి
- పాలక వర్గాల్లేక ఆగిన 15వ ఆర్థిక సంఘం నిధులు
- సర్పంచ్ ఎన్నికలపై వీడని సందిగ్ధం
- జీతాలు అందక కార్మికుల తిప్పలు
- అప్పుల భారంతో చేతులెత్తేస్తున్న పంచాయతీ సెక్రటరీలు


సూర్య కోనరావుపేట

గ్రామ పంచాయతీలకు పైసల్లేక మౌళిక వసతుల కల్పన, అభివృద్ధి పడకేసింది. కనీసం చెత్త సేకరణ, తాగునీటి సరఫరా వంటి కీలక పనులకు కూడా పైసల్లేని దుస్థితి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాల నుండి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం, స్టేట్ ఫైనాన్స్ కమిషన్ (ఎస్ఎఫ్సీ) నిధులే కాదు జనరల్ ఫండ్ కు కూడా తిప్పలు ఏర్పడడంతో పంచాయతీల్లో పరిపాలనా వ్యవహారాల్నిచూడలేమంటూ సెక్రటరీలు చేతులెత్తేస్తున్నారు. గ్రామ పంచాయతీలకు పాలకవర్గాలు లేకపోవడంతో కేంద్రం నుండి రావాల్సిన 15 వఆర్థిక సంఘం నిధుల్ని ఆపేశారు.గ్రామపంచాయతీ లకు ఐదేళ్లు గడువు ముగియగానే ఎన్నికలు నిర్వహించాల్సిన రాష్ట్ర ప్రభుత్వం రాజ్యాంగ స్పూర్తికి విరుద్ధంగా వ్యవహారిస్తుంది.73,74 రాజ్యాంగ సవరణ ద్వారా స్థానిక సంస్థలకు అధికారాలు కట్టబెట్టారు.అందులో కీలకమైనది ఐదేళ్లకోసారి విధిగా ఎన్నికలు నిర్వహిం చాలి.కానీ..! రాష్ట్ర ప్రభుత్వాలు రాజ్యాంగ స్పూర్తిని పక్కన పెట్టి రాజకీయ ప్రయోజనాల్ని వెతుకుతున్నాయి. 2లో

## వరుస "దొంగతనాల"తో
# "వణుకుతున్న" జనం...

- గోపాల్ రావు పేటలో దొంగల "స్వైర విహారం"..
- పనిచేయని నిఘా నేత్రాలు...
- విచారణ పేరుతో పోలీసుల కాలయాపన....
- దొంగతనాల కేసుల్లో పురోగతి ఏది?..
- పోలీసులకు సవాల్ గా మారిన దొంగతనాలు.....

సూర్య రామడుగు 2లో






## కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఖర్చు చేసిన
# నిధులపై శ్వేత పత్రం విడుదలకు సిద్ధం

- రోడ్ల కోసం రూ.లక్షన్నర కోట్లు ఖర్చు
- రైల్వేల అభివృద్ధికి రూ.33 వేల కోట్లు కేటాయింపు
- ఇకనైనా విమర్శలు మాని అభివృద్ధికి సహకరించండి
- గుల్జార్ హౌజ్ ఘటన మనసును కలిచివేసింది
- కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్



సూర్య కరీంనగర్ ప్రతినిధి

తెలంగాణకు కేంద్ర ప్రభుత్వం ఏం చేసిందంటూ పదేపదే పనికి మాలిన ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు రోడ్లు, రైల్వేల అభివృద్ధే నిదర్శనమని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. ఆదివారం (మిగతా 2లో)



# వ్యాపారులకు,రైతులకు సౌకర్యాలు కల్పిస్తాం



-ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్

- సిరిసిల్లలో మానేరు,రైతు బజార్, జిల్లా గ్రంథాలయం పరిశీలన
- హాజరైన కలెక్టర్ సందీప్ కుమార్ ఝా

సూర్య, రాజన్న సిరిసిల్ల. 2లో

# ఎన్నికలు జరగవు...నిధులు రావు

**సూర్య కోనరావుపేట**

2019 ఫిబ్రవరిలో కొలువు తీరిన గ్రామ పంచాయతీ పాలకవర్గాల ఐదేళ్ల పదవి కాలం 2024 ఫిబ్రవరిలో ముగిసింది. అంతకు ముందే పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించాలి. కానీ..! రాష్ట్ర ప్రభుత్వం పంచాయతీల్లో ప్రత్యేక పాలన అమలు చేస్తుంది. ఏడాది దాటినా గ్రామ పంచాయతీలకుఎన్నికలు ఎప్పుడు జరుగుతాయో ఇప్పటికీ స్పష్టత లేని పరిస్థితి ఉంది. కోనరావుపేట మండలంలో 28 గ్రామ పంచాయతీలున్నాయి. వీటిలో ప్రత్యేక అధికారుల పాలనే కొనసాగుతుంది. రాజ్యాంగం ప్రకారం స్థానిక సంస్థలకు కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ప్రతి ఆర్థిక సంవత్సరం ప్రజలకు మౌళిక సదుపాయాల కల్పన, అభివృద్ధి పనుల కోసం నిధులు కేటాయించాలి. అయితే పాలక వర్గాలు ఉంటే తప్ప నిధులివ్వకూడదనే మార్గదర్శకాలున్నందున కేంద్ర ప్రభుత్వం నుండి రాష్ట్రానికి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులు ఆగిపోయాయి.

**- ఆగిపోయిన రూ.250 కోట్లు**

15వ ఆర్థిక సంఘం 2021 నుండి 2026 వరకు అమల్లో ఉంటుంది. ఐదేళ్ల ప్రణాళికలో భాగంగా గ్రామ పంచాయతీలకు జనాభా ఆధారంగా ప్రజలకు మౌళిక వసతుల కల్పన, అభివృద్ధి కోసం నిధులు కేటాయిస్తుంది. ఒక్కొక్కరికి రూ.812 చొప్పున 15వ ఆర్థిక సంఘం నిధులు విడుదల చేస్తుంది. 2024-25 ఆర్థిక సంవత్సరంలో తెలంగాణ రాష్ట్రానికి 15వఆర్థిక సంఘం నుండి కేటాయించిన రూ. 1514 కోట్ల నిధులు ఆగిపోయాయి.

**- పడకేసిన పల్లెలు**

ఏడాదికిపైగా గ్రామ పంచాయతీల్లో పాలక వర్గాల్లేకపోవడం వల్ల పల్లెలు పడకేశాయి. కేంద్రం నుండి రావాల్సిన 15వ ఆర్థిక సంఘం నిధులతో పాటు రాష్ట్ర ప్రభుత్వం ఇవ్వాల్సిన స్టేట్ ఫైనాన్స్ కమిషన్(ఎస్ఎఫ్ సి) నిధుల్ని కూడా ఇవ్వడంలో జాప్యం జరుగుతోంది. గత బీఆర్ఎస్ ప్రభుత్వంలోనే (ఎస్ఎఫ్ సి ) నిధులివ్వ లేదంటే కాంగ్రెస్ అధికారంలోకి వచ్చాక కూడా నిధులు సరిగ్గ అందల్లేదు. నిధులు ఆగిపోవడంతో పంచాయ తీల్లో సదుపాయాలు కల్పించడంలో ప్రత్యేక అధికారులు గా ఉన్న పంచాయతీ సెక్రటరీలు విఫలమవుతున్నారు. గ్రామాల్లో నిత్యం పారిశుధ్యం, పరిసరాల పరిశుభ్రతకు సంబంధించి చెత్త సేకరణ, చెట్లు,చెత్త చెదారం తొలగింపు పనులు చేసేందుకు ఉపయోగించే వాహనాలకు డీజిల్ పోయడం కష్టమవుతుంది.ట్రాక్టర్లు రిపేర్లకు వస్తే షెడ్డకే పరిమితమ వుతున్నాయి.వేసవిలో నీటి ఎద్దడి తీవ్రమైంది. తాగునీటి సరఫరా చేసే బోర్ల మరమ్మతులు, పైపుల లీకేజీలు, కొత్త పైపులైన్ విస్తరణకు పైసల్లేవు. వీధి దీపాలు, పంచాయతీ కార్యాలయం, బోరు మోటర్ల కరెంట్ బిల్లులు కూడా చెల్లించడంలేదు. మురుగు కాల్వలనిర్మాణం, మరమ్మతులు, బ్లీచింగ్, బయోటెక్స్, పాగింగ్ సామాగ్రికి కూడా డబ్బుల్లేవని కార్యదర్శులు చేతులెత్తేస్తున్నారు.పలు గ్రామాల్లో మంచినీళ్ల కోసం జనం ఖాళీ బిందెలతో రోడ్డెక్కారు. అద్దె బోర్ల ద్వారా నీటిని సరఫరా చేసేందుకు డబ్బుల్లేవని చెబుతున్నారు. ఇప్పటికే పంచాయతీలనిర్వహణ కోసం కార్యదర్శులు ఉద్దెర పద్ధతిలో సరుకులు తెచ్చి నెట్టుకొచ్చారు. వీధిదీపాలు,పైపులు, నల్లాలు, బ్లీచింగ్, డీజిల్, మరమ్మతుల కోసం దుకాణాల్లో అప్పుపెట్టారు. ఇంటి, వాణిజ్య పన్నులు, లైసెన్స్ ఫీజులు, నిర్మాణ పన్నుల రూపంలోవచ్చిన డబ్బుల్ని కూడా సకాలంలో డ్రా చేసుకునే వీల్లేక అప్పులు కట్టలేక పోతున్నామని పలువురు సెక్రటరీలు ఇటీవల పంచాయతీ రాజ్ కమీషనర్ ను కలిసి విన్నవించారు.

**- పస్తుల్లో జీపీ కార్మికులు**

గ్రామ పంచాయతీల్లో పారిశుద్ధ్యం, మంచినీటి సరఫరా, వీధి లైట్లు, ఉపాధి పనులు, నర్సరీలు, స్కూల్స్ శుభ్రత వంటి పనులు చేస్తున్న మల్టీపర్పస్ వర్కర్లు జీతాలివ్వడంలేదు. కాంగ్రెస్ అధికారంలోకి రాగానే గ్రామ పంచాయతీ కార్మికులందరికీ ప్రతి నెలా బ్యాంకు ఖాతాలో జీతాలు వేస్తామని హామీ ఇచ్చారు.కేంద్రం, రాష్ట్ర ప్రభుత్వం జీపీలకునిధులివ్వకపోవడం వల్ల కార్మికుల జీతభత్యాలు ఆగిపోయాయి. మూడు నెలలకు పైగా జీతాలేకపోయినా పస్తులుండి పనిచేస్తున్నారు. పలు ఆందోళనలు నిరసనలు చేశారు. నిధుల్లేకపోవడం వల్లనే జీతాలివ్వడంలేదని కార్యదర్శులు చెబుతున్నారు.

# కేంద్ర ప్రభుత్వం తెలంగాణకు ఖర్చు చేసిన నిధులపై శ్వేత పత్రం విడుదలకు సిద్ధం

*(మొదటి పేజీ తరువాయి)*

కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ పనులను పరిశీలించిన కేంద్ర మంత్రి బండి సంజయ్ ఈ సందర్భంగా మాట్లాడుతూ జాతీయ రహదారుల కోసమే రూ.లక్షన్నర కోట్లు, రైల్వేల అభివృద్ధికి రూ.33 వేల కోట్లు ఖర్చు చేశామన్నారు. తెలంగాణకు కేంద్రం ఇచ్చిన నిధులు, చేసిన అభివృద్ధిపై శ్వేత పత్రం విడుదల చేసేందుకు సిద్ధంగా ఉన్నామన్నారు. ఇకనైనా విమర్శలు మానుకుని అభివృద్ధికి సహకరించాలని కోరారు. పాతబస్తీ గుల్జార్ హౌజ్ ప్రమాద ఘటనపట్ల తీవ్ర దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "హైదరాబాద్ గుల్జార్ హౌజ్ ప్రమాద ఘటనలో 17 మంది మరణించడం తీవ్ర దిగ్భ్రాంతిని కలిగించింది. బీజేపీ పక్షాన సంతాపం వ్యక్తం చేస్తున్నా. చిన్నారులు కూడా మరణించారు. ఆ ఘటన తలుచుకుంటేనే మనసు కలిచివేస్తోంది. ప్రధానమంత్రి మోదీ వెంటనే స్పందించి సాయం ప్రకటించారు. ఆ కుటుంబాలను రాష్ట్ర ప్రభుత్వం అన్ని విధాలా ఆదుకోవాలి. మళ్లీ ఇలాంటివి పునరావృతం కాకుండా చర్యలు తీసుకోవాలి. బతికుంటే పరిహారం...చనిపోతే సంతాపంతోనే సరిపెట్టడం సరికాదు"అని పేర్కొన్నారు.కేంద్రం ఏం చేసిందంటూ పదేపదే పసలేని ఆరోపణలు చేస్తున్న కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు రైల్వే స్టేషన్ల, జాతీయ రహదారుల అభివృద్ధి పనులే నిదర్శనమన్నారు. "జాతీయ రహదారుల కోసమే ఇప్పటి వరకు రూ.లక్షన్నర కోట్లు ఖర్చు చేసినం. తెలంగాణకు ఎన్ని నిధులు కేటాయించాం? ఏ విధమైన అభివృద్ధి చేశామనే అంశంపై శ్వేత పత్రం విడుదల చేసేందుకు సిద్ధం. తెలంగాణ అభివృద్ధికి కేంద్రం కట్టుబడి ఉంది. నిజానికి రాష్ట్ర ప్రభుత్వం కేంద్రానికి పూర్తిస్థాయిలో సహకరించడం లేదు. విమర్శలకే పరిమితమవుతూ అభివృద్ధికి అడ్డంకిగా మారుతున్నారు. ఇకనైనా రాష్ట్రాభివృద్ధి విషయంలో కలిసి రావాలని కోరుతున్నా" సూచించారు."తెలంగాణలో రైల్వే అభివృద్ధికి 32 వేల 940 కోట్ల రూపాయలకుపైగా ఖర్చు చేసినం. ఈ ఒక్క ఏడాదే 5 వేల 336 వేల కోట్లు కేటాయించినం. నాచారం రైల్వే టెర్మినల్ ను అద్భుతంగా నిర్మించుకున్నం. 750 కోట్లతో సికింద్రాబాద్ రైల్వే స్టేషన్ పనులు కొనసాగుతు న్నాయ్. 350 కోట్లతో నాంపల్లి రైల్వే స్టేషన్ ను ఆధునీకరిస్తున్నం. ఈ అభివృద్ధి పనులన్నీ కాంగ్రెస్, బీఆర్ఎస్ నేతలకు కన్పించకపోవడం సిగ్గు చేటు"అని అన్నారు.

**కరీంనగర్ రైల్వే స్టేషన్ ఆధునీకరణ అద్భుతం**

**- ప్రధానికి కరీంనగర్ ప్రజలంతా రుణపడి ఉంటారు**

**- త్వరలోనే జమ్మికుంట స్టేషన్ ను ఆధునీకరించబోతున్నాం**

ఆధునీకరణలో భాగంగా కరీంనగర్ రైల్వే స్టేషన్ అద్భుతంగా మారిందని కేంద్ర హోంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ అన్నారు. కరీంనగర్ ప్రజలంతా ప్రధానికి రుణపడి ఉంటారని చెప్పారు. 10 ఏళ్ల క్రితం రైల్వే స్టేషన్ల దుస్థితి ఎట్లుందో అందరికీ తెలుసునని, ప్రస్తుతం రైల్వే స్టేషన్ల రూపురేఖలే మారిపోతున్నాయని వ్యాఖ్యానించారు.ఈనెల 22న ప్రధానమంత్రి నరేంద్రమోదీ తెలంగాణలోని కరీంనగర్, బేగంపేట, వరంగల్ రైల్వే స్టేషన్లతోపాటు దేశవ్యాప్తంగా 102 రైల్వే స్టేషన్లను వర్చువల్ గా ప్రారంభిస్తున్న విషయం తెలిసిందే. ఈ నేపథ్యంలో కరీంనగర్ ఆధునీకరణ పనులను, స్టేషన్ ప్రారంభోత్సవ ఏర్పాట్లను పరిశీలించేందుకు కేంద్ర మంత్రి బండి సంజయ్ కరీంనగర్ రైల్వే స్టేషన్ ను సందర్శించారు. స్టేషన్ మొత్తం కలియతిరిగారు. పనుల వివరాలను అడిగి తెలుసుకున్నారు. 'అమృత్ భారత్' పథకం కింద దేశవ్యాప్తంగా 25 వేల కోట్ల రూపాయల వ్యయంతో దేశవ్యాప్తంగా 1350 రైల్వే స్టేషన్ల అభివృద్ధి చేస్తున్నాం. మన తెలంగాణలో 2 వేల కోట్లతో 40 రైల్వే రైల్వే స్టేషన్ల ఆధునీకరణ పనులు కొనసాగుతున్నయ్ అని అన్నారు. ఈనెల 22న ప్రధానమంత్రి నరేంద్రమోదీ దేశవ్యాప్తంగా 102 రైల్వే స్టేషన్లను వర్చువల్ గా ప్రారంభించబోతు న్నారు. తెలంగాణలో 3 రైల్వే స్టేషన్లు (బేగంపేట, వరంగల్, కరీంనగర్) ఉంటే అందులో మన కరీంనగర్ ఉండటం సంతోష ంగా ఉంది.కరీంనగర్ రైల్వే స్టేషన్ అద్భుతంగా మారింది. కరీంనగర్ ప్రజలు మోదీకి రుణపడి ఉంటారు. త్వరలోనే జమ్మికుంట రైల్వే స్టేషన్ ను కూడా ఆధునీకరించబోతున్నారు. తీగలగుట్ట ఆర్వోబీ పనులు కూడా కొనసాగుతున్నాయి. బడ్జెట్ కంటే అదనంగా మరో రూ.2కోట్లు వెచ్చించి రోడ్లు, ఇతర సౌకర్యాలు కల్పిస్తున్నాం. నిర్ణీత గడువులోగా పనులు పూర్తి చేసి ప్రారంభించబోతున్నాం అని అన్నారు.ఆయన వెంట కరీంనగర్, పెద్దపల్లి బీజేపీ జిల్లా అధ్యక్షులు గంగాడి కృష్ణారెడ్డి, సంజీవరెడ్డి, మాజీ మేయర్లు సునీల్ రావు, డి.శంకర్, మాజీ మేయర్ గుగ్గిళ్ల రమేశ్, 1వ డివిజన్ మాజీ కార్పొరేటర్ కొలగాని శ్రీనివాస్ తోపాటు స్థానిక రైల్వే అధికారులు, నాయకులు ఉన్నారు.

# వ్యాపారులకు,రైతులకు సౌకర్యాలు కల్పిస్తాం

**సూర్య, రాజన్న సిరిసిల్ల.**

సిరిసిల్ల లోని చిరు వ్యాపారులకు,రైతు బజారులో రైతులకు అన్ని సౌకర్యాలు కల్పిస్తామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. సిరిసిల్ల పట్టణంలోని రైతు బజార్ ను ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, కాంగ్రెస్ పార్టీ సిరిసిల్ల నియోజకవర్గం ఇంచార్జ్ కేకే మహేందర్ రెడ్డి, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్ పర్సన్ స్వరూప, ఆర్డీఓ వెంకటేశ్వర్లు పరిశీలించారు. రైతులు, కూరగాయల విక్రేతలకు సౌకర్యంగా ఉండేలా షెడ్లు నిర్మిస్తామని, కనీస వసతులు కల్పిస్తామని తెలిపారు.

**-జ్యోతిరావుపూలే విగ్రహం ఏర్పాటుకు స్థల పరిశీలన**

సిరిసిల్ల పట్టణంలోని గ్రంథాలయం ఆవరణలో మహాత్మా శ్రీ జ్యోతిరావుపూలే విగ్రహం ఏర్పాటుకు ప్రభుత్వ విప్, వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝా, జిల్లా గ్రంథాలయ సంస్థ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, తదితరులు పరిశీలించారు.


**- క్రికెట్ స్టేడియం నిర్మాణానికి చర్యలు**

సిరిసిల్లలోని క్రికెట్ క్రీడాకారులు, విద్యార్థులకు అందుబాటులో ఉండేలా క్రికెట్ స్టేడియం నిర్మాణానికి చర్యలు తీసుకుంటున్నామని ప్రభుత్వ విప్, వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్ తెలిపారు. సిరిసిల్ల మానేరు వాగు సమీపంలో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి ప్రభుత్వ విప్ వేములవాడ ఎమ్మెల్యే ఆది శ్రీనివాస్, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా మానేరు ఆవరణలోని స్థలాన్ని పరిశీలించారు. ఈ సందర్భంగా ప్రభుత్వ విప్ బ్యాటింగ్ చేయగా, కలెక్టర్ సందీప్ కుమార్ ఝా బౌలింగ్ చేశారు.అనంతరం ఆది శ్రీనివాస్ మాట్లాడుతూ స్పోర్ట్స్ అథారిటీ ఆఫ్ తెలంగాణ ఆధ్వర్యంలో సిరిసిల్ల మానేరు వాగు సమీపంలో క్రికెట్ స్టేడియం నిర్మాణానికి సన్నాహాలు చేస్తున్నామని తెలిపారు. క్రీడాకారులు నైపుణ్యం పెంపొందించడానికి అవసరమైన అన్ని సౌకర్యాలు తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం కల్పిస్తుందని ఆయన వెల్లడించారు. ప్రతిభావంతులైన క్రీడాకారులు ఉంటే వారికి అత్యుత్తమ శిక్షణ ఇప్పించడానికి తమ సిద్ధమని ప్రభుత్వ విప్ వెల్లడించారు. ఈ కార్యక్రమంలో పట్టణ కాంగ్రెస్ అధ్యక్షులు చొప్పదండి ప్రకాష్ తోపాటు కాంగ్రెస్ నాయకులు క్రీడాకారులు పాల్గొన్నారు.

# వరుస "దొంగతనాల"తో "వణుకుతున్న" జనం...

**సూర్య రామడుగు**

రామడుగు మండలం గోపాలరావుపేట గ్రామంలో వరుస దొంగతనాలతో గ్రామంలో ప్రజలు బెంబేలెత్తిపోతున్నారు... గోపాలరావుపేట గ్రామంలో ఇటీవల కాలంలో గ్రామానికి చెందిన నల్ల శ్రీనివాస్ ఏగుర్ల బీరయ్య ఇరుకుటుంబ సభ్యులు కలిసి దైవదర్శనం కోసం వేములవాడకు వెళ్లారు. ఇదే అర్ధరాత్రి ఇరువురి ఇండ్లల్లో 80 తులాల వెండి నాలుగున్నర తులాల బంగారం 1.60 లక్షల నగదును దొంగలు ఇంటి తాళాలు బీరువాల తాళాలు పగలగొట్టి వస్తువులను చిందర వందరగా చేసి దొంగిలించారు. ఇదే కాకుండా గత కొద్ది నెలల క్రితం గ్రామానికి చెందిన రిటైర్డ్ ప్రభుత్వ ఉద్యోగి మధుసూదన్ రెడ్డి పక్షం రోజులకు పైగా హైదరాబాదులో ఆసుపత్రిలో చికిత్స నిమిత్తం వెళ్లగా ఇంట్లో దొంగలు పడి బంగారం ఎత్తుకెళ్లారు. ఇంతే కాకుండా గ్రామ ప్రధాన రహదారి బస్టాండ్ చౌరస్తాలో బంగారు దుకాణంలో గత ఏడాది క్రితం దొంగలు షెటర్ పగలగొట్టి బంగారం తో పాటు నగదును ఎత్తుకెళ్లారు.. ఇదే గ్రామానికి చెందిన ఓ రిటైర్డ్ పోలీస్ హెడ్ కానిస్టేబుల్ ఇంట్లోనే అర్ధరాత్రి దొంగలు గోడ దూకి హెడ్ కానిస్టేబుల్ భార్య బాత్రూం కి వెళ్ళిన సమయంలోనే మెడలో నుండి బంగారు ఆభరణాలు తెంపుకొని వెళ్లిన ఘటన జరిగింది.. ఇవే కాకుండా గ్రామంలో ఇంకా వీటితోపాటు పలువురి ఇండ్లు దుకాణాలలో దొంగలు స్వైర విహారం చేస్తూ బంగారంతో పాటు నగదును ఎత్తుకెళ్లిన ఘటనలు జరిగాయి.. గ్రామంలో వరుస దొంగతనాలు జరగడంతో గ్రామ ప్రజలు రాత్రిపూట కంటి మీద కునుకు లేకుండా బెంబేలెత్తిపోతున్నారు.. బాధితులు పోలీసులకు ఫిర్యాదులు చేసినప్పటికీ విచారణ పేరుతోచుట్టపు చూపుల వచ్చి వెళుతున్నారు తప్ప దొంగలను మాత్రం పట్టుకొని బాధితులకు న్యాయం చేయడం లేదని బాధితులు వాపోతున్నారు.. గ్రామంలో గతంలో పోలీస్ కమిషనర్ కమలహాసన్ రెడ్డి హయంలో అప్పటి ఎస్సై నంది రెడ్డి నరేష్ రెడ్డి రామడుగు మండలంలో అన్ని గ్రామాలలో ప్రజా ప్రతినిధులు ప్రజలు యువజన సంఘాల ఆర్థిక సహకారంతో గ్రామ ప్రధాన కూడలిలో సీసీ కెమెరాలు బిగించారు.. కానీ కొద్ది నెలలు మాత్రం నిఘా నేత్రాలు పని చేసి అనంతరం అవి పని చేయకుండా పోయిన కనీసం పోలీసులు పట్టించుకున్న దాఖలాలు లేవు.. దీంతో గ్రామాలలో దొంగలు చెలరేగిపోయి తాళం వేసి ఉన్న ఇండ్లను టార్గెట్ చేస్తూ దొంగతనాలతో స్వైర విహారం చేస్తున్నారు.. ఇంత తతంగం జరుగుతున్న పోలీసులు మాత్రం విచారణ పేరుతో నిమ్మకు నీరెత్తినట్లు ఉండటం వెనుక మతలబు ఏమిటని బాధితులు ప్రజలు విమర్శిస్తున్నారు.. మరి ఇప్పటికైనా దొంగతనాల స్వైర విహారం పై పోలీస్ బాస్ గౌస్ ఆలం చర్యలు తీసుకుంటారో లేదో వేచి చూద్దాం..





సూర్య
నేటి దినపత్రిక
www.suryaa.com

రాజన్నసిరిసిల్ల

సోమవారం 19 మే 2025




రాహుల్ గాంధీపై అక్రమ కేసు పెట్టినందుకు

# నిరసనగా నరేంద్రమోదీ దిష్టి బొమ్మ దగ్ధం

**సూర్య కోనరావుపేట**



రాహుల్ గాంధీపై అక్రమ కేసులు పెట్టినందున రాష్ట్ర యూత్ కాంగ్రెస్ పిలుపు మేరకు కోనరావుపేట మండల కేంద్రంలోని అంబేద్కర్ చౌక్ వద్ద కాంగ్రెస్ మండల యూత్ అధ్యక్షుడు బండి ప్రభాకర్ ఆధ్వర్యంలో ప్రధాని నరేంద్ర మోదీ దిష్టిబొమ్మను ఆదివారం దగ్ధం చేశారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ఏఐసిసి అగ్రనేత, ఎంపీ రాహుల్ గాంధీకి ప్రజల్లో వస్తున్న ఆదరణ చూసి ఓర్వలేని మోడీ సర్కార్ బీహార్ రాష్ట్రంలోని దర్భంగా అంబేద్కర్ హాస్టల్లో దళిత విద్యార్థులను కలవనీయకుండా కేంద్ర పోలీసు వ్యవస్థను అడ్డుపెట్టుకొని రాహుల్ గాంధీపై అక్రమ కేసులు బనాయించారని అన్నారు. కాంగ్రెస్ పార్టీ ఎదుగుదలను చూసి ఓర్చుకోలేక ఇలాంటి కేసులు పెడుతున్నారని కాంగ్రెస్, పార్టీ బడుగు బలహీన వర్గాల పార్టీ అన్నారు. పార్టీని బలహీనపరచడానికి బిజెపి కుట్రలు చేస్తుందని కేంద్రంలో బిజెపి అరాచక పాలన సాగిస్తుందని, బిజెపి ప్రభుత్వంలో దేశ సంపదంత సంపన్నులు దోచుకుంటున్నారు అని విమర్శించారు. దేశంలో కులగణన చేసి వారికి రావలసిన వాటా కోసం రాహుల్ గాంధీ పోరాటం చేస్తున్నారని అన్నారు. దీనిని జీర్ణించుకోలేక కేంద్రంలో మోడీ ప్రభుత్వం ఈడిని అడ్డం పెట్టుకుని అక్రమ కేసులు బనాయిస్తుందని, ముందు దేశ సంపదను దోచుకుంటున్న బిజెపి నాయకులు. సంపన్నులకు కొమ్ముకాస్తున్న వారిపై కేసులు పెట్టాలని డిమాండ్ చేశారు. ఎన్ని కుట్రలు పన్నిన రాహుల్ గాంధీ నాయకత్వంలో కాంగ్రెస్ పార్టీ ముందుకు పోతూ అన్ని వర్గాల పేద ప్రజల హక్కుల కోసం పోరాడుతుందన్నారు. రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చిన తర్వాత ఎన్నో సంక్షేమ పథకాలులతో ముందుకు పోతున్నాం అన్నారు. ఎన్నికలు ఇచ్చిన హామీ మేరకు ఆరు గ్యారంటీలను అమలు చేస్తున్నాం. ఈ ఐదు సంవత్సరాలే కాకుండా మళ్లీ వచ్చేఐదు సంవత్సరాలు కూడా రాష్ట్రంలో కాంగ్రెస్ పార్టీ అధికారంలో ఉంటుందన్నారు. రాబోయే రోజుల్లో బిజెపి ప్రభుత్వం పతనం అవుతుందని దేశానికి రాహుల్ గాంధీ ప్రధాని కావడం ఖాయం అన్నారు. రాహుల్ గాంధీ పై పెట్టిన అక్రమ కేసులను వెనక్కి తీసుకోకపోతే రాబోయే రోజుల్లో ఒక్క బీజేపీ నాయకుడిని కూడా బయట తిరగనియ్యమని హెచ్చరించారు. ఈ కార్యక్రమంలో ఎన్ఎస్ యుఐ మండల అధ్యక్షులు వెంకటేష్, యూత్ నాయకులు అబ్బసాని దినేష్, వడ్డేపల్లె మధు, ములిగే నవీన్, గడిపెల్లి వినయ్, మాసం జనార్ధన్, వేణు రెడ్డి, గొల్లపల్లి నవీన్, శేషు, పాకాల వినయ్, రాజు, గొట్టే ఉదయ్ తదితరులు పాల్గొన్నారు.

## వివాహ వేడుకలలో పాల్గొన్న ప్రముఖులు

**సూర్య చందుర్తి**



చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక పురకరు క్షత్రియ కళ్యాణ మండపంలో ఆదివారం రోజున జరిగిన నిజామాబాద్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న చందుర్తి మండల కేంద్రానికి చెందిన ఎస్సై చిర్రం తిరుపతి -రచన వివాహ వేడుకలలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, వేములవాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు, బిజెపి పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్ రావు చందుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రముఖులతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పుస్తె మట్టెల పంపిణి

**- పాలకేంద్రం చైర్మన్ జంగం స్వామి యాదవ్**

**సూర్య గంభీరావుపేట**



గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన జంగం రాజు-బాలమణిల కుమార్తె శివాని వివాహానికి కరీంనగర్ పాల డైరీ ఆధ్వర్యంలో ఆదివారం పుస్తె మట్టెలు పంపిణి చేశారు. ఈ కార్యక్రమంలో నర్మాల పాల కేంద్రం చెర్మన్ జంగం స్వామి యాదవ్, సభ్యులు కిషన్, ప్రకాష్, శ్రీహరి, లింగం, శ్రీను, నర్సింలు, ఆంజనేయులు, నర్సింలు, గోపాల్, శంకరయ్య, ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## నిరుపేద కుటుంబానికి నిత్యవసర సరుకుల పంపిణీ

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల సుభాష్ నగర్‌కు చెందిన వెంగళ నవీన్ భవన నిర్మాణ కార్మికుడు గత నెల క్రితం ప్రమాదవ శాత్తు మృతి చెంద గా వారి కుటుంబానికి ఏఐటీయూసీ భవన నిర్మాణ కార్మిక సంఘం జిల్లా ప్రధాన కార్యదర్శి కడారి రాములు బియ్యం, నిత్యవసర సరుకులు అందిం చారు. నిరుపేద కుటుంబానికి చెందిన వెంగళ నవీన్ నెల రోజుల క్రితం భవన నిర్మాణంలో పని చేస్తుండగా ప్రమాదవశాత్తు కింద పడ్డాడు 15 రోజుల పాటు ఆసుపత్రిలో చికిత్స వందుతూ నిన్నటి రోజు మృతి చెందా డు. మృతుడికి భార్య ముగ్గురు కుమార్తెలు ఉన్నారు. సొంత ఇల్లు లేకపోవ దంతో నెహ్రూ నగర్ అంబా భవాని ధర్మశాలలో ఆశ్రయం పొందుతున్నా రు. వీరి కుటుంబానికి కడారి రాములు బియ్యం, నిత్యవసర సరుకులను పంపిణీ చేశారు. ఈ నిరుపేద కుటుంబాన్ని ప్రభుత్వం ఆదుకొని వారికి డబుల్ బెడ్ రూమ్ మంజూరు చేయాలని కోరారు. దాతలు ఎవరైనా ఈ కుటుంబాన్ని ఆర్థికంగా ఆదుకోవాలని కడారి రాములు కోరారు. వీరి వెంట ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు అజ్జ వేణు, నాయకులు చేరాల రవి తది తరులు ఉన్నారు.

## మృతి చెందిన మిత్రుడి కుటుంబానికి ఆర్థిక సహాయం

**సూర్య చందుర్తి**



మూడపల్లి గ్రామానికి చెందిన కొమ్ము చరణ్ ఇటీవల అనారోగ్యంతో మృతి చెందారు. చరణ్ మృతితో అతని కుటుంబం తీవ్ర మనోవేదనకు లోనైంది. ఆయనకు భార్య, ఒక కుమారుడు ఉన్నారు. చరణ్ డిగ్రీ చదువుతున్న రోజుల్లో సన్నిహితంగా ఉన్న మిత్రులు ఈ విషాద సమయంలో కుటుంబానికి ఆర్థికంగా సహాయం చేశారు. మిత్రులు స్వచ్ఛందంగా విరాళాలు సమీకరించి, కుటుంబానికి అందజేశారు. స్నేహబంధం ఏ స్థాయిలో ఉండాలో చూపించిన ఈ చర్య మానవతా విలువలకు నిదర్శనంగా నిలిచింది.

## సిరిసిల్లలో టొయోట కార్ల షోరూం ప్రారంభోత్సవం

**సూర్య సిరిసిల్ల టౌన్**



సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నూతనంగా టొయోట కార్ల షోరూం ప్రారంభించారు. సిరిసిల్ల పట్టణంలోని చంద్రంపేట వద్ద టయోటా కార్ల షోరూంను సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడూరు ప్రవీణ్‌లు ప్రారంభించారు. టొయోట సంబంధించిన అన్ని రకాల కార్లు సరసమైన ధరలు సిరిసిల్లలో లభిస్తాయని అధికృత డీలర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో షోరూం సిబ్బంది, కస్టమర్లు పాల్గొన్నారు.

## సి సి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**సూర్య చందుర్తి**



చందుర్తి మండలం దేవుని తండా గ్రామములో సిసి రోడ్డు నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిధులు మంజూరు చేయాగ నిర్మాణ మొదలు పెట్టినట్టు తెలిపారు. ఈ కార్యక్రమంలో అజ్మీర గణేష్, నునావత్ బిక్య భానోత్, తేజ, నునవత్ రవి, అజ్మేరా తిరుపతి, నునావత్ లక్ష్మణ్, అజ్మీరా బోజ్యా, అజ్మీర గంగారాం, బానోత్ మహేష్ తదితరులు పాల్గొన్నారు

## మొక్కలు నాటిన బొడ్డు తిరుమల రమేష్

**సూర్య బోయినపల్లి**



మాజీ రాజ్యసభ సభ్యులు జోగినిపల్లి సంతోష్ కుమార్ ప్రారంభించిన గ్రీన్ ఇండియా హరిత సేన కార్యక్రమంలో పాల్గొని మొక్కలు నాటిన బోయినిపల్లి మండలం తడగొండ గ్రామ బిఆర్ఎస్ పార్టీ సీనియర్ నాయకులు బొడ్డు తిరుమల రమేష్. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ ఆదివారం మా పెళ్లిరోజు పురస్కరించుకొని మా ఇంటి ఆవరణలో మాజీ సర్పంచ్ చిందం రమేష్,బిఆర్ఎస్ నాయకులు చెపురి మహిపాల్‌తో మొక్కలు నాటడం సంతోషంగా ఉందని తెలియజేస్తూ పర్యావరణ పరిరక్షణ కోసం చేపట్టిన గ్రీన్ ఇండియా ఛాలెంజ్ హరిత సేనలో పాల్గొని తమ వంతుగా మొక్కలు నాటాలని తెలిపారు. ఇట్టి కార్యక్రమంలో పాల్గొన్న హరిత సేన సభ్యులు కమల్ గౌడ్ తదితరులు పాల్గొన్నారు.

## అందాల పోటీలపైన ఉన్న శ్రద్ధ ఆరు గ్యారంటీలపై లేదా?

**- కంచర్ల రవి గౌడ్**

**సూర్య సిరిసిల్ల టౌన్**



రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల మేని ఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు. తెలంగాణ భవన్‌లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ అయ్యా ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలతోపాటు 420 హామీలు చెప్పి గద్దెనెక్కి రాష్ట్రంలో ప్రతి ఒక్కరిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎలక్షన్‌లో ఇచ్చిన హామీలను నెరవేర్చక కాల యాపన చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదని ఆయన మండి పడ్డారు. వీటిపై ప్రధాన ప్రతి పక్షమైన బిఆర్ఎస్ నిలదీస్తుందని మీరు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు అయ్యేదాకా విడిచి పెట్టేదే లేదని రైతుల వద్ద తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు. ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, కొడం వెంకటేష్, అప్రోచ్, అజ్జు, భానుకిరణ్, రాజు పాల్గొన్నారు.

## జీలుగా విత్తనాల కోసం అన్నదాతల ఎదురుచూపులు

**సూర్య గంభీరావుపేట**



వర్షాకాల సాగు కోసం అన్నదాతలు సన్నద్ధమవుతున్నారు. జీలగ విత్తనాల కోసం పంపిణీ కేంద్రాల చుట్టూ అన్నదాతలు తిరుగుతున్నారు. డిమాండ్ కు తగినట్టుగా నిలువలు లేకపోవడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. గతంలో ఆగ్రోస్, ప్రాథమిక వ్యవసాయ సహకారాల సంఘాల ద్వారా జీలుగ విత్తనాలు అందించేది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా జీలుగ విత్తనాలు అన్నదాతలకు అందించటానికి ఏర్పాట్లు చేస్తున్నారు. జీలుగా విత్తనాల కోసం మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్ వివరణ కోరగా రెండు మూడు రోజుల్లో జీలుగా విత్తనాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.



నేటి దినపత్రిక సూర్య
www.suryaa.com

జగిత్యాల

సోమవారం 19 మే 2025 4


# ఘనంగా శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం-జాతర


## - ప్రత్యేక పూజల్లో పాల్గొన్న ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్

సూర్య - కథలాపూర్

మండల కేంద్రంలో ఆదివారం శ్రీదేవి భూదేవి సమేత శ్రీ లక్ష్మీ వెంకటేశ్వర స్వామి కళ్యాణం - జాతర అంగరంగా వైభవంగా జరిగింది. స్వామి వారిని పూలతో అందంగా అలంకరించి భక్తుల సమక్షంలో వేద మంత్రాల మధ్య పెళ్లి జరిపించారు. ఉదయం నుండి భక్తులు అధిక సంఖ్యలో పాల్గొని స్వామి వారిని దర్శించుకుని మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం భక్తులకు ఆలయ కమిటీ నిర్వాహకులు అన్నదానం నిర్వహించారు.

**- స్వామివారికి ప్రత్యేక పూజలు చేసిన ప్రభుత్వ విప్**

మండలంలో జరుగుతున్న శ్రీ వేంకటేశ్వర స్వామి కళ్యాణంకు విచ్చేసి ప్రత్యేక పూజలు నిర్వహించారు. అంతకుముందు ఆయనకు అర్చకులు వెంకటేశ్వర చార్య,శ్రీనివాస చార్యులు పూర్ణ



కుంభంతో స్వాగతం పలికి ఘనంగా శాలువా తో సన్మానించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ స్వామి వారి కృపా కటాక్షాలు ప్రజలందరిపై ఉండాలని దేవున్ని వేడుకున్నానని తెలిపారు.దేవునికి రథం తయారుకు ఏర్పాటు చేసుకోవాలని తన సహాయ సహకారాలు అంది స్తానని అన్నారు.ఈ కార్యక్రమంలో ఆలయ కమిటీ చైర్మన్ ఎల్లాల కిసాన్ రెడ్డి, వైస్ చైర్మన్ చెన్నమనేని రాజేందర్ రావ్, ప్రధాన కార్యదర్శి కల్లెడ ప్రసాద్, మార్కెట్ కమిటీ చైర్మన్ పూంద్ర నారాయణ రెడ్డి, మండల కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు నాగరాజు, బ్లాక్ కాంగ్రెస్ పార్టీ అధ్యక్షుడు అజీమ్, పిసిసి కార్యవర్గ సభ్యుడు అంజయ్య, పులి హరి ప్రసాద్, వెలిచాల సత్య నారాయణ, వర్ది నేని లింగా రావ్, న్యావనంది శేఖర్, తీపిరెడ్డి ఆనంతరెడ్డి, అంబటి రాధ కృష్ణ, మండలోజి నరేష్ చారి,లకవత్ రమేశ్, మట్ట గజం నర్సయ్య, బోదాసు నర్సయ్య తదితరులు ఉన్నారు.

# భారత రాజ్యాంగంలో అంబేద్కర్ ఆత్మ

## - జగిత్యాల డిఎస్పీ రఘు చందర్

సూర్య జగిత్యాల ప్రతినిధి

భారత రాజ్యాంగంలో అంబేద్కర్ ఆత్మ ఉందని జగిత్యాల డిఎస్పీ రఘుచందర్ కొనియాడారు. జగిత్యాల జిల్లా కేంద్రంలోని తహసీల్ చౌరస్తా వద్ద డిక్కీ కోఆర్డినేటర్ నల్ల శ్యామ్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణంలో భాగంగా అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి నివాళులు అర్పించారు. ఈ సందర్భంగా మాట్లాడుతూ ప్రబుద్ధ భారత్ ఇంటర్నేషనల్ ఫౌండేషన్, హైదరాబాద్ ఆధ్వర్యంలో ప్రతి ఆదివారం అంబేద్కర్ స్మరణం నిర్వహించడం అభినందనీయం అన్నారు. సమాజంలో ఉన్న అస్పృశ్యత అంటరానితనం అసమానతలు రూపుమాపడానికి రాజ్యాంగంలో ఆర్టికల్ 14,15,16 ద్వారా బడుగు బలహీన వర్గాలకు రక్షణ కల్పించారని అన్నారు. వారు చదువుకున్నప్పుడు ఎన్నో అవమానాలకు గురైన కూడా కుటుంబాన్ని త్యాగం చేసి విద్యా



అనే ఆయుధంతో ప్రపంచ మేధావిగా గుర్తింపు పొందారు. ఈరోజు తాము ఉద్యోగంలో వారు రాజ్యాంగంలో కల్పించిన అవకాశాలేనని పేర్కొన్నారు. చదువు ద్వారా మాత్రమే సమాజంలో గుర్తింపు పొందుతామని విద్యను నిర్లక్ష్యం చేస్తే అన్ని కోల్పోతామని సూచించారు. విజ్ఞానం ద్వారానే ప్రశ్నించే అవకాశం దొరుకుతుందని విద్య నిర్లక్ష్యం చేయొద్దని కోరారు. స్వతంత్ర ఫలాలను స్వేచ్ఛగా అనుభవిస్తున్నాం అంటే అంబేద్కర్ రక్షణ ద్వారా మాత్రమే సాధ్యమవుతుందని తెలిపారు. ఈ కార్యక్రమంలో అల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘము రాష్ట్ర ఉపాధ్యక్షులు మద్దెల నారాయణ జగిత్యాల జిల్లా మాల మహానాడు అధ్యక్షుడు చిత్తరి ప్రభాకర్, పొనగంటి రాజన్న, ఆల్ ఇండియా అంబేద్కర్ యువజన సంఘం రాష్ట్ర కార్యదర్శి నక్క విజయ్ కుమార్, బత్తుల ప్రదీప్ రావు, బొంకటి రవి, పొన్నగంటి రాజారత్నంలో, మాజీ కౌన్సిలర్ బొల్లె శేఖర్, తక్కల దేవయ్య, బోట్ల విజయరత్నం, కడమండ కమలాకర్,కంటే అంజయ్య, మాజీ ఎంపిటిసి గిద్ద శంకరయ్య, మెరుగు లక్ష్మణ్, దాసరి లచ్చన్న, తూము వెంకటేష్, బొల్లం ప్రభాకర్, సంకె మహేష్, ముద్దమల్ల గంగాధర్, కొల్లూరి సురేందర్, గాదం కృపాకర్, తోట జగన్ అంబేద్కర్ సంఘాల నాయకులు, అంబేద్కర్ వాదులు పాల్గొన్నారు.

# దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జూలై 9 కి వాయిదా

## - ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు

సూర్య- కోరుట్ల



కేంద్ర కార్మిక సంఘాల పిలుపుమేరకు ఈనెల 20న జరిగే దేశవ్యాప్త సార్వత్రిక సమ్మె జూలై 9కి వాయిదా వేసినట్లు ఏఐటీయూసీ జిల్లా అధ్యక్షులు సుతారి రాములు, ఐఎఫ్టియు జిల్లా అధ్యక్షులు చింత భూమేశ్వర్,సిఐటియు జిల్లా అధ్యక్షులు ఎండి చౌదరి తెలిపారు .ఆదివారం సి. ప్రభాకర్ భవన్‌లో కార్మిక సంఘాల సమావేశం జరిగింది ఈ సమావేశంలో మాట్లాడుతూ పాహల్గాంలో 26 మంది అమాయకులను ఉగ్రవాదులు దాడి చేసి బలి తీసుకున్న సంఘటన తర్వాత జరుగుతున్న రాజకీయ పరిణామాలను, భారత సాయుధ దళాల పోరాట చర్యల పట్ల ఈ సమ్మె వాయిదా వేసినట్టు తెలిపారు. కేంద్ర ప్రభుత్వంకార్మిక చట్టాలు అమలు చేయుటకు, నాలుగు లేబర్ కోడలు రద్దు చేయాలని సమ్మె పిలుపు నన్నాలు చేస్తున్న సందర్భంలో యజమాన్యులకు ప్రభుత్వాలకు నోటీసులు ఇవ్వటం జరిగింది తిరిగి ఈ సమ్మె జూలై 9న నిర్వహించుట కోసం ఇప్పుడు జరిగే సమ్మె ఉపసంహరించుకుంటున్నామని తెలిపారు. కేంద్ర ప్రభుత్వం పాలక పార్టీలు,పార్లమెంట్ మంత్రులు,సభ్యులు దేశ భద్రతకై పోరుగు దేశంలో మిలిటరీ యుద్ధం జరిగినది చర్యలు కొనసాగుతున్నవి కార్మిక సమస్యలు విన్నవించుటకు తగిన సమయం కాదు దేశ భద్రత దృష్టి ప్రకారం సమ్మె వాయిదా వేయడం జరిగింది కానీ అదే రోజు కార్మిక వ్యతిరేక లేబర్ కోడ్స్ రద్దుకై నిరసనలు ధర్నాలు ఊరేగింపులు సభలు నిర్వహించాలని కేంద్ర కార్మిక సంఘాల ఐక్యవేదిక పిలుపు అమలు చేయాలని కార్మికుల లోకానికి ఈ జిల్లాల్లో తెలియజేస్తున్నాం. ఈ సమావేశంలో ఏఐటీయూసీ, సిఐటియు ,ఐఎఫ్టియు, కార్మిక సంఘాల నేతలు రామిల్ల రాంబాబు ,దేశవేని నరసయ్య, ఎన్ గంగాధర్ తదితరులు పాల్గొన్నారు.

# గంగాసాగర్‌కు ఎమ్మెల్యే సన్మానం..

సూర్య మెట్‌పల్లి

ఇండియన్ మెడికల్ అసోసియేషన్ (ఐఎంఏ) జాతీయ వైద్య విధాన రాజ్యాంగ సవరణ, ఆమోద కమిటీ మెంబర్‌గా పట్టణానికి చెందిన పిల్లల వైద్య నిపుణులు డాక్టర్ గంగాసాగర్ ఎన్నిక కాగా ఆదివారం ఆయన స్వగృహంలో కోరుట్ల ఎమ్మెల్యే డాక్టర్ కల్వకుంట్ల సంజయ్ కలిసి శాలువాతో ఘనంగా సన్మానించి శుభాకాంక్షలు తెలిపారు. ఆయన వెంట మొరపు తేజ, ఆకుల ప్రవీణ్, అంగడి పురు షోత్తం, రాజేందర్, శ్రీనివాస్,శ్యామ్,రవి పాల్గొన్నారు.



# హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయండి

సూర్య - కథలాపూర్



కేంద్ర హోం శాఖ సహాయ మంత్రి బండి సంజయ్ నిర్వహించే హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయాలని మండల బిజెపి పార్టీ అధ్యక్షుడు మల్యాల మారుతి కోరారు. మండల కేంద్రంలోని బిజెపి పార్టీ కార్యాలయంలో ఆదివారం కార్యకర్తల సమావేశంలో మాట్లాడారు.ఈ నెల 22న కరీంనగర్ లో నిర్వహించే ఈ సభకు అన్నీ గ్రామాల నుండి హిందూ బంధువులు అధిక సంఖ్యలో పాల్గొని హిందూ ఐక్యతను చాటాలని పేర్కొన్నారు.ఈ కార్యక్రమంలో సీనియర్ నాయకులు రాచమడుగు వెంకటేశ్వర రావు, ఎడమల వినోద్ రెడ్డి, నరెడ్ల రవి,కాషోజి ప్రతాప్, గాంధారి శ్రీనివాస్, దండిక లింగం, కథలాపురం మహేష్, పాలెపు నరేష్,గంగమల్లయ్య తదితరులు పాల్గొన్నారు.

# కౌన్సిలింగ్‌తో వృద్ధుల కేసులు పరిష్కారం

సూర్య జగిత్యాల ప్రతినిధి



కన్న తల్లిదండ్రులను పోషించక నిరాధరిస్తున్న కొడుకులకు, వారి కోడళ్లకు తెలంగాణ అల్ సీనియర్ సిటీజెన్స్ అసోసియేషన్ జిల్లా అధ్యక్షుడు హరి అశోక్ కుమార్ ఆధ్వర్యంలో అసోసియేషన్ ప్రతినిధులు గౌరిశెట్టి విశ్వనాథం, వెల్ముల ప్రకాష్ రావు తదితరులు కౌన్సిలింగ్ చేయడంతో తాము తమ తల్లిదండ్రులను పోషిస్తూ,బాగోగులుచేసుకోవడానికి సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చారు. ఆదివారం జిల్లా కేంద్రంలోని అసోసియేషన్ కార్యాలయం కౌన్సిలింగ్ కేంద్రంకు జిల్లాలోని జగిత్యాల పట్టణం, మల్యాల, పెగడపల్లి, ధర్మపురి, కోడిమ్యాల,కోరుట్ల,కథలాపూర్,మేడిపల్లి మండలాలకు చెందిన ఆ కొడుకులు, కూతుర్లను,కోడళ్లను ఆ వృద్ధ తల్లిదండ్రుల అభ్యర్ధనపై పిలిపించి వయోవృద్ధుల చట్టంపై హరి అశోక్ కుమార్ అవగాహన కల్పించారు. నిరాదరణకు గురిచేస్తే రెవెన్యూ డివిజనల్ అధికారి అయిన వయో వృద్ధుల ట్రిబ్యునల్ చైర్మన్ 6 మాసాలకు పైగా జైలు శిక్ష,జరిమానా విధించే వీలు ఆ చట్టంలో ఉందని,మాయ మాటలతో,బెదిరింపులతో వారి ఆస్తులను రిజిస్ట్రేషన్ చేసుకున్నా అట్టి ఆస్తులు తిరిగి ఆ తల్లిదండ్రుల పేరిట మార్పిడి చేసే అధికారం జిల్లా కలెక్టర్‌కు ఉందని కౌన్సిలింగ్ చేయడంతో ఆ కొడుకులు సమ్మతించి ఒప్పంద పత్రం రాసిచ్చి ఆ వృద్ధ తల్లి దండ్రులను తమ వెంట తీసుకెళ్లారు.

# బాసర ఆలయ ప్రధాన అర్చకులపై దాడిని తీవ్రంగా ఖండిస్తున్నాం

సూర్య జగిత్యాల ప్రతినిధి



నిర్మల్ జిల్లాలోని పవిత్ర బాసర ఆలయ ప్రధానఅర్చకులు బ్రహ్మశ్రీ సంజీవ్‌పై జరిగిన దాడిని తెలంగాణ బ్రాహ్మణ సేవా సంఘ సమాఖ్య (టిబిఎస్ఎస్ఎస్) పక్షాన తీవ్రంగా ఖండిస్తున్నామని ఆ సంఘ రాష్ట్ర కోశాధికారి డాక్టర్ సముద్రాల విజయ సారధి తెలిపారు. ఆదివారం జగిత్యాల జిల్లా పర్యటనకు విచ్చేసిన సందర్భంగా స్థానిక బ్రాహ్మణ సంఘ బాధ్యులతో కలిసి మీడియాతో మాట్లాడారు. దైవసేవలో నిమగ్నమైన బ్రాహ్మణ పూజారి సంజీవ్‌పై దాడి చేయడం అమానుషమని, మరొక మారు ఇలాంటివి జరగకుండా చర్యలు తీసుకోవాలని డిమాండ్ చేస్తూ ప్రభుత్వాన్ని కోరారు.ఈ దాడికి సంబంధించిన పూర్వపరాలు పరిశీలించి పూర్తి సమాచారాన్ని తెలుసుకొని అర్చకులపై దాడి చేసిన వారు ఎంతటి వారైనా కఠినంగా శిక్షించాలని డాక్టర్ సముద్రాల విజయసారథి కోరారు. ఇలాంటి చర్యలు పునరావృతం కాకుండా ప్రభుత్వం బాధ్యులపై కఠిన చర్యలు తీసుకోవాలని అన్నారు.అంతే కాకుండా బ్రాహ్మణులను అవహేళన పరిచే విధంగా వ్యవహరిస్తున్న వారిపై శిక్షించడానికి ప్రత్యేక చట్టం ఉండాల్సిన అవసరం ఎంతైనా ఉందని అన్నారు. ఈ సమావేశంలో టీబీఎస్ఎస్ యువ నాయకులు గోవర్ధనగిరి ధీరజ్ కృష్ణమాచారి, నమిలకొండ యశస్వి భరద్వాజ్, జగిత్యాల బ్రాహ్మణ సంఘం ప్రతినిధులు చాకుంట వేణు మాధవరావు సిరిసిల్ల రాజేంద్ర శర్మ తదితరులు ఉన్నారు.

## ప్రభుత్వ డిగ్రీ కళాశాల పెద్దపల్లి-వీ హబ్ మధ్య అంగీకార ఒప్పందం

**సూర్య - పెద్దపల్లి రూరల్**

హైదరాబాదులో జరిగిన కార్యక్రమంలో పెద్దపల్లి ప్రభుత్వ డిగ్రీ కళాశాల , వీ -హబ్ మధ్య అవగాహన ఒప్పందం కుదిరింది. అవగాహన ఒప్పంద పత్రాన్ని తెలంగాణ రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి చేతుల మీదుగా కళాశాల ప్రిన్సిపల్ డాక్టర్ లక్ష్మీ నర్సయ్య అందుకున్నారు. ఈ సందర్భంగా ప్రిన్సిపల్ మాట్లాడుతూ ఈ ఒప్పందం ద్వారా కళాశాల కు గుర్తింపు తో పాటు డిగ్రీ కళాశాలలో చదువుతున్న మహిళా విద్యార్థులకు ఎంతగానో ఉపయోగపడుతుందని అన్నారు. మహిళా విద్యార్థులు చదువుతోపాటు నూతన ఆవిష్కరణలు చేసే అవకాశం వీ-హబ్ సహకారంతో పొందవచ్చు అని చెప్పారు. మహిళలు విజయవంతంగా పారిశ్రామిక రంగంలో



అడుగుపెట్టవచ్చన్నారు. మహిళలు నూతన ఆవిష్కరణ ద్వారా సమాజంలో కొత్త మార్పు తీసుకురావడం, పురుషులతో పాటు సమాన అవకాశాలు ఉంటాయి.. కళాశాలలో చదువుతున్న ప్రతి మహిళా విద్యార్థి వీ- హబ్ సహకారంతో నూతన ఆలోచనలతో ముందుకు వచ్చి, నైపుణ్యాన్ని పెంపొందించుకొని కొత్త అంకుర సంస్థలు ఏర్పాటు చేయాలని అన్నారు . కెరీర్ గైడెన్స్ లేక యువత నిర్దేశిత లక్ష్యాలను చేరుకోలేకపోతు న్నారు. ఈ నేపథ్యంలో మహిళా సాధికారతే లక్ష్యంగా అంకుర(స్టార్టప్) పరిశ్రమలు ఏర్పాటు చేయించి పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దేందుకు 'వీ-హబ్ ' అండగా నిలుస్తోంది. పారిశ్రామికవేత్తలుగా తీర్చిదిద్దడమే లక్ష్యం వ్యాపార రంగంలో అతివలు ఎదుర్కొంటున్న సవాళ్లను అధిగమించేలా నైపుణ్యం పెంచడం, ఆర్థిక సాధికారతే లక్ష్యంగా గత ప్రభుత్వం 2018లో 'వీ-హబ్ (వుమెన్ ఎంటర్ప్రెన్యూర్స్ - హబ్)'ను ఏర్పాటు చేసింది. డిగ్రీ, పీజీ విద్యార్థినులకు కెరీర్ గైడెన్స్ ఇవ్వడం, అంకుర పరిశ్రమలు ఏర్పాటు చేయించడం,సంఘాలు మహిళలను వ్యాపారవేత్తలుగా తీర్చిది ద్దడమే లక్ష్యంగా సంస్థ పని చేస్తోంది. కొత్త పరిశ్రమల ఏర్పాటుకు ప్రోత్సాహం లభిస్తుందని అన్నారు.

## రొంపికుంట గ్రామ అభివృద్ధి పై బహిరంగ చర్చకు సిద్ధమా

**-కాంగ్రెస్ నాయకులకు బీఆర్ఎస్ నేతల సవాల్ -40 ఏండ్లలో చేయలేని అభివృద్ధి నాలుగేండ్లలో చేసిన పుట్ట మధు**

**-మాజీ ఎమ్మెల్యే పుట్ట మధు హయాంలోనే లక్షలాది రూపాయల అభివృద్ధి పనులు**

**-రొంపికుంటలో విలేకర్ల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు**

**సూర్య, సెంటినరీ కాలనీ**

కమాన్ పూర్ మండలం లో రొంపికుంట గ్రామంలో ఎవరి పాలనలో ఎన్ని ఏండ్లలో ఎంత అభివృద్ధి చేశారో తెచ్చుకోవడానికి తాము సంసిద్ధంగా ఉన్నామని బీఆర్ఎస్ నాయకులు సవాల్ చేశారు. కమాన్ పూర్ మండలంలోని రొంపికుంట గ్రామంలో ఆదివారం ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో బీఆర్ఎస్ నాయకులు మాట్లాడారు. మంథని నియోజకవర్గం ఏర్పడిన నాటి నుంచి ఎక్కువ కాలం ఎమ్మెల్యేలుగా పరిపాలించింది కాంగ్రెస్ నాయకులేనన్నారు. రాష్ట్రంలో ఉన్నత పదవుల్లో కొనసాగినప్పటికీ వారి స్థాయిలో రొంపికుంట గ్రామ అభివృద్ధికి పెద్దగా చేసింది ఏమీ లేదన్నారు. 40 ఏళ్ల పాటు దుద్దిళ్ళ శ్రీపాదరావు, ఆయన తనయుడు శ్రీధర్ బాబు లే ఎమ్మెల్యేలుగా కొనసాగారని, నాలుగేండ్లు మాత్రమే పుట్ట మధు ఎమ్మెల్యేగా కొనసాగారని ఈ కాలంలోనే రొంపికుంట గ్రామ అభివృద్ధికి లక్షలాది రూపాయలు మంజూరు చేయించి గ్రామ అభివృద్ధికి దోహదపడ్డారన్నారు. రొంపికుంట గ్రామంలో సిమెంట్ రోడ్ల నిర్మాణాలకు, పాఠశాల గదుల నిర్మాణాలకు, సామాజిక భవన నిర్మాణాలకు ఇలా గ్రామంలో ఎన్నో అభివృద్ధి పనులు చేపట్టడం



జరిగిందన్నారు. ఉన్న మాట అంటే ఉలుకెక్కువ అన్న సామెత చందంగా రాష్ట్రంలో కాంగ్రెస్ ప్రభుత్వం అధికారంలోకి వచ్చి 16 నెలలు గడిచిన రొంపికుంట గ్రామానికి నయాపైసా అభివృద్ధి చేయలేదని అంటే.. ఇక్కడి కాంగ్రెస్ నాయకులు ఉలికిపడి ఇష్టానుసారంగా, అర్థరహితంగా మాట్లాడడం సరైంది కాదన్నారు. ఎన్నికలకు ముందు ఇచ్చిన హామీలు అమలవుతున్నాయా..? రొంపికుంట గ్రామంలో ఎందరికి రూ, 2 లక్షల రుణమాఫీ వర్తించిందో చెప్పగలరా.. కళ్యాణ లక్ష్మి తులం బంగారం సంగతేంది.. మహిళలకు ఇస్తామన్నా రూ, 2500 ల మాటేమిటి... ఇకపోతే 420 హామీలు ఇచ్చారు వాటి మాటేమిటో.. ఇలా ఈ ప్రశ్నలకు కాంగ్రెస్ నాయకుల వద్ద సమాధానం ఉందా అని ప్రశ్నించారు. పుట్ట మధు మంథని ఎమ్మెల్యేగా కొనసాగిన నాలుగేండ్ల కాలంలో, జడ్పీ చైర్మన్ గా కొనసాగిన కాలంలో ఎంతో మందికి ఆరోగ్య చికిత్స కోసం ఎల్. వో. సీ లు, సీ. ఎం రిలీఫ్ పండ్ ఇప్పించారు. కాంగ్రెస్ పరిపాలన కాలంలో ఎల్. వో. సీ లు, సీ. ఎం. రిలీఫ్ ఫండ్ అంటే ప్రజలకు తెలియని పరిస్థితి ఉండేదన్నారు. పుట్ట మధు మంథని ఎమ్మెల్యేగా గెలిచాక ఎందరికో ప్రభుత్వం నుంచి వైద్య సహాయానికి ఆర్థిక భరోసా అందించారన్నారు. పుట్ట మధు హయాంలో గ్రామంలో అభివృద్ధియే జరగలేదని మాట్లాడడం వారి అవివేకానికి నిదర్శనమన్నారు. ఇప్పటికైనా కాంగ్రెస్ నాయకులు కండ్లు ఉన్న కబోదుల్లా మాట్లాడకుండా.. కళ్ళు తెరిచి.. ఆలోచించి మాట్లాడే విధానాన్ని అవలంభించాలని హితవు పలికారు. తమ స్థాయిని మరిచి కాంగ్రెస్ నాయకులు మరోమారు పుట్ట మధు పై అర్థరహిత విమర్శలు చేస్తే సహించేది లేదని హెచ్చరించారు. ఈ విలేకర్ల సమావేశంలో బీఆర్ఎస్ రొంపికుంట గ్రామ శాఖ అధ్యక్షుడు కొయ్యడ రవి యాదవ్, మాజీ వైస్ ఎంపీపీ ఉప్పరి శ్రీనివాస్ యాదవ్, పీ. ఏ. సీ. ఎస్ వైస్ చైర్మన్ చిందం తిరుపతి, నాయకులు పులిపాక రాయలింగు, కొయ్యడ కుమార్ యాదవ్, చొప్పరి తిరుపతి, కొండి అనిల్, ఊరడి శ్రీనివాస్, పులిపాక మల్లయ్య, జంగిలి శ్రీనివాస్, కొండి సంపత్ లతో పాటు తదితరులు పాల్గొన్నారు.

## ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కీ వినతి పత్రం అందజేసిన అనుము రాములు

**సూర్య, యైటింక్లైన్ కాలనీ**



అదివారం రోజున 17 డివిజన్లో ఉన్న ముఖ్యమైన సమస్యలపై రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ కలిసి వినతిపత్రం అందజేయడం జరిగింది. ప్రతిస్పందన ఇచ్చిన ఎమ్మెల్యే సంబంధిత అధికారులను వెంటనే ఆదేశించి సమస్యల పరిష్కారానికి చర్యలు తీసుకోవడం మాకు ఎంతో ధైర్యాన్నిచ్చింది. ఎమ్మెల్యే ప్రజలపట్ల ఉన్న నిజమైన కట్టుబాటుని, సేవాభావాన్ని ప్రతిబింబిస్తోంది. ప్రజల మేలు కోసమే నిరంతరం కృషి చేసే నాయకులు మా రామగుండంలో ఉండటం గొప్ప అదృష్టంగా భావిస్తున్నాము. ఈ సందర్భంగా మ్మెల్యే రాజ్ ఠాకూర్ కీ మనస్ఫూర్తిగా ధన్యవాదాలు తెలిపారు ఈ కార్యక్రమంలో 17 డివిజన్ ఇంచార్జ్ , అనుము రాములు, బీసీ సెల్ అధ్యక్షులు మెరుగు రాజేశం పాల్గొన్నారు.

## కోతుల బెడద సమస్యను పరిష్కరించాలి

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం బుధవారం పేట గ్రామ పంచాయతీ పరిధిలోని రామయ్యపల్లి గ్రామంలో కోతుల బెడద సమస్యను పరిష్కరించాలని జిల్లా కలెక్టర్ కి పిఆర్ ఫౌండేషన్ ఫర్ సొసైటీ వెల్నెస్ అండ్ ఎంపవర్మెంట్ సంస్థ ప్రతినిధులైన కాటి పల్లి శ్రీనివాస్, పొలంపల్లి రవి వినతిపత్రం అందజేశారు. గ్రామ డ్రైనేజ్ విషయంలో కూడా చొరవ చూపి శుభ్రం చేయించాలని, అలాగే పక్కన గ్రామమైనటువంటి నగరంపల్లి గ్రామ పంచాయతీ సమస్యల గురించి తెలియ చేసారు. కొత్త రేషన్ కార్డు షాపును ఏర్పాటు చేయాలని, అంగన్వాడి సెంటర్ ను ఏర్పాటు చేయాలనీ వినతి పత్రంలో పేర్కొన్నారు. అదే విధంగా జిల్లా గ్రామ పంచాయతీ అధికారి, సివిల్ సప్లై అధికారులకు వినతిపత్రం అందజేశారు.

## వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గం

**- అధ్యక్ష, కార్యదర్శులుగా అయిల రమే ష్, మంద శ్రీనివాస్ గౌడ్**

**సూర్య- సుల్తానాబాద్**



వాకర్స్ అసోసియేషన్ అధ్య క్షుడిగా అయిల రమేష్, ప్రధాన కార్య దర్శి గా మంద శ్రీనివాస్ గౌడ్ లతో పాటు నూతన కార్యవర్గాన్ని ఎన్ను కు న్నారు. ఆదివారం మండల కేంద్రంలోని ప్రభుత్వ కళాశాల మైదానంలో వాకర్స్ అసోసియేషన్ నూతన కార్యవర్గ ఎన్నికలను నిర్వహించారు. ఎన్నికల అధికారిగా ఏ రాజేంద్రప్ర సాద్ వ్యవహరించారు, గౌరవ అధ్యక్షులుగా అమిరిశెట్టి రాజలింగం, బైరగోని రవీందర్ గౌడ్, ఉపాధ్యక్షులుగా చొప్పరి సుమన్, కందునూరి కుమార్, ఎలగందుల మల్లేశం, పల్ల సురేష్, ఎనగందుల ఎల్లయ్య, కోశాధి కారి సుంక వేణు, సహాయ కార్యదర్శిగా పళ్ళ శ్రీనివాస్ ఎలిగేటి రమేష్ కొలిపాక రవీందర్ , ఉల్లంగుల శ్రీనివాస్, ప్రచార కార్యదర్శిగా కామని శ్రీకాంత్ ముఖ్య సలహాదారులు ఎం రాజేంద్ర ప్రసాద్, కొమరవెల్లి భాస్కర్, సుగుణాకర్, లీగల్ అడ్వైజర్ గా కోడెం అజయ్, సర్వోత్తమ్ రెడ్డి, సత్యనారా యణ, కోచ్ గా అంతర్జాతీయ క్రీడాకారుడు గెల్లు మధు లను ఏకగ్రీవంగా ఎన్నుకున్నారు. అనంతరం ఎన్నికల అధికారి యం. రాజేంద్ర ప్రసాద్ ఆధ్వర్యంలో నూతన కార్యవర్గం ప్రమాణ స్వీకారం నిర్వహించారు.

## బాధిత కుటుంబాకి పరామర్శ

**సూర్య ఎలిగేడు**



మండలం లోని లాలపల్లి గ్రామానికి చెందిన మాజీ సర్పంచ్ మిసరగండ మల్లేశం భార్య అనారోగ్యం తో ఆదివారం మృతి చెందారు. ఆమె భౌతిక కాయం పై పూల గుచ్చాలు వేసి ఆయన కుటుంబాన్ని పరామర్శించారు. ఆయన తో బి ఆర్ ఎస్ మండల అధ్యక్షుడు బైరెడ్డి రాంరెడ్డి, మాజీ ఎంపీపీ తానిపర్తి స్రవంతి - మోహన్ రావు,నాయకులు న్యాతరి పోచయ్య, కవ్వం పల్లి బాపయ్య, బాసంపల్లి రాజేష్, వినోద్,రాజేశం, కిష్టయ్య గ్రామస్థులు కుటుంబ సభ్యులు ఉన్నారు.

## అమెరికాకు వెళ్తున్న ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు

**సూర్య, సెంటినరీ కాలనీ**



ఆర్జీ-3 జీఎం నరేంద్ర సుధాకర్ రావు అమెరి కాకు వెళుతున్నారు. ఈ నెల 21 వ తేదీ నుండి దీర్ఘకాలిక సెలవులో వెళ్తున్నారు. జూన్ 18 వ తేదీ న తిరిగి విధులలో చేరుతారు. సొంత పనుల మీద అమెరికాకు వెళ్తున్నారు. ఏ. ఎల్.పి జనరల్ మేనేజర్ కొలిపాక నాగేశ్వర రావుకు ఆర్జీ-3 జీఎంగా అదనపు బాధ్యతలు అప్పగిస్తూ యజమాన్యం ఉత్తర్వులు జారీ చేసింది.

## ఆదివరహ సన్నిధిలో అన్నదానం

**సూర్య, సెంటినరీ కాలనీ**



మండల కేంద్రమైన కమాన్ పూర్ లోని ఆదివరహ దేవాలయంలో హనుమాన్ స్వాములకు ఆదివారం అన్నదానం ఏర్పాటు చేశారు. సుందిళ్ల గ్రామానికి చెందిన మండల పాపిరెడ్డి, నందమ్మ, శ్రవణ్ రెడ్డి,రజిత రాజేష్,తుమ్మల మధుసూదన్ రెడ్డి, సువర్ణ, గోపాల్ రెడ్డి,సుమిత్ర ,విశాల్ వైభవ్, సత్యనారాయణ రెడ్డి, స్వాతి, శృతి, శశాంక్ రవీందర్ రెడ్డి,ప్రసన్న, లక్ష్మి, నిఖిల్,అఖిల్,రామ్ రెడ్డి, సరోజన,ప్రవళిక లకు హనుమాన్ స్వాములు పక్షాన, హనుమాన్ సేవ సమితి పక్షాన ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు.

## బోరింగ్ లు మరమ్మతులు చేయించిన మాజీ సర్పంచ్

**సూర్య, సెంటినరీ కాలనీ**



పెద్దపల్లి జిల్లా కాంగ్రెస్ పార్టీ మహిళా ఉపాధ్యక్షురాలు, ముస్త్యాల తాజా మాజీ సర్పంచ్ రామగిరి లావణ్య-నాగరాజు ఎస్సీ కాలనీలో ఆదివారం బోరింగ్ లు మరమ్మత్తు చేయించారు. రెండు బోరింగ్ లు చెడిపోవడంతో కాలనీ వాసులు మంచి నీటికి అనేక ఇబ్బందులు పడుతున్నారు. ఈ విషయం లావణ్య దృష్టికి తీసుకెళ్లారు. దీంతో ఆమె స్పందించి మరమ్మత్తులు చేయించారు. మరమ్మతులు చేయించడంపై కాలనీవాసులు హర్షం వ్యక్తం చేశారు.

# మాట ఇచ్చాడు...స్వంత ఖర్చులతో విమానం ఎక్కించాడు

**-మాట తప్పని ప్రభుత్వ పాఠశాల హెడ్మాస్టర్ -ఇద్దరు విద్యార్థులకు విమానం అవకాశం**

**సూర్య, సెంటినరీ కాలనీ**

మాట ఇచ్చాడు...స్వంత ఖర్చులతో ఇద్దరు విద్యార్థులను విమానం ఎక్కించిన ఘనత రామగిరి మండలం బేగంపేట జిల్లా పరిషత్ హై స్కూల్ ప్రధానోపాధ్యాయులు మల్కా రాంకిషన్ రావు కే దక్కుతుంది. 10వ తరగతి ఫలితాల్లో ప్రతిభ కనబరిచిన విద్యార్థులు ఎంతమంది అయిన సొంత ఖర్చుతో విమానంలో తీసుకెళ్తానని ఆయన పరీక్షలకు ముందు ప్రకటించారు. ఈ మేరకు ఉత్తమ మార్కులు సాధించిన ఇద్దరు విద్యార్థినులను ఆదివారం విమానంలో విశాఖపట్నం(వైజాగ్) తీసుకెళ్లారు. ఇటీవల వెలువడిన పదో తరగతి ఫలితాల్లో పాగాల రసిత 558 మార్కులు, శ్రీమంతుల లోహిత 557 మార్కులు సాధించారు. పాఠశాలలో 23 మంది విద్యార్థులు పరీక్ష రాయగా 22 మంది ఉత్తీర్ణులయ్యారు. 95.6% శాతం ఉత్తీర్ణత సాధించారు. పాఠశాలలో ఎంతమంది 10 జీ.పీ.ఏ స్థాయి మార్కులు సాధిస్తే వారందరినీ తన సొంత ఖర్చులతో విమానం ఎక్కిస్తానని విద్యార్థులను 10వ తరగతి పరీక్షలకు ముందు ప్రోత్సహించారు. ఇద్దరు విద్యార్థులు అత్యధిక మార్కులు సాధించగా, ఇచ్చిన మాట ప్రకారం హెచ్ఎం మల్కా రాంకిషన్ రావు తన సతీమణి లక్ష్మారం పాఠశాల ఉపాధ్యాయురాలు మల్కా శైలజ తో కలిసి ఆదివారం విద్యార్థినులను హైదరాబాద్ శంషాబాద్ ఎయిర్ పోర్ట్ కు తీసుకెళ్లి విమానంలో వైజాగ్ కు వెళ్లారు. ఆదివారం, సోమవారం రెండు రోజులు వీరికి వైజాగ్ లో ఉన్న ముఖ్యమైన ప్రదేశాలతో పాటు మ్యూజియం ఇతర ప్రాంతాలను చూపిస్తామని హెచ్ఎం రాంకిషన్ రావు తెలిపారు. విద్యార్థినిలు ఇద్దరు అమ్మాయిలు కావడంతో వారికి తోడుగా ఉండాలనే ఉద్దేశంతో ఆయన తన సతీమణి శైలజను వారికి తోడుగా తీసుకువెళ్లారు. సుమారు రూ.35,000/- ఖర్చు చేశారు. ప్రైవేటు పాఠశాలలకు దీటుగా ప్రభుత్వ పాఠశాలలో పదో తరగతి ఉత్తీర్ణత పెరగాలని ర్యాంకులు రావాలని ఉద్దేశంతో ఆయన విద్యార్థులను ఎంతగానో ప్రోత్సహించారు. కాగా జీవితంలో ఒక్క రోజైనా విమానంలో ఎక్కాలనే కోరిక ప్రతి ఒక్కరికి ఉంటుంది. ఈ క్రమంలో పేద కుటుంబానికి చెందిన ఇద్దరు విద్యార్థినిలు విమానం ఎక్కడంతో ఎంతో సంతోషాన్ని వెలిబుచ్చారు. ముఖ్యంగా మల్కా రాంకిషన్ రావు ఉపాధ్యాయ వృత్తిని చేపట్టి, 2002 నుంచి 2009 వ సంవత్సరం వరకు సుల్తానాబాద్ మండలం నారాయణపూర్ ప్రభుత్వ పాఠశాలలో విధులు నిర్వహిస్తున్న సమయంలో ఉత్తర తెలంగాణలో తొలిసారి ఎన్ఆర్ఐ సహకారంతో పాఠశాల అభివృద్ధి చేయించారు. 2009 నుండి 2015 వరకు కమాన్ పూర్ ప్రభుత్వ పాఠశాలలో అనారోగ్యంతో ఉన్న ఇద్దరు పిల్లలకు శస్త్రచికిత్స చేయించారు. 2015 నుంచి 2024 వరకు ఎఫ్.సీ.ఐ ప్రభుత్వ పాఠశాలలో 39 మంది విద్యార్థులు ఉన్న తెలుగు మీడియం పాఠశాలను ఇంగ్లీష్ మీడియం గా మార్చారు.





విద్యార్థుల సంఖ్య పెంపు కోసం సొంత ఖర్చుతో దూర ప్రయాణ పిల్లలకు టాటా ఏస్ వాహనం సమకూర్చారు. తాజాగా బేగంపేటలో పదో తరగతి చదువుతున్న 23 మంది విద్యార్థులకు సొంత ఖర్చుతో సుమారు రూ.50 వేల విలువైన స్టడీ కార్నర్ (టేబుల్, చైర్, ల్యాంప్, ప్యాడ్) లను సమకూర్చారు. ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను ప్రోత్సహించే భాగంలో బేగంపేట పాఠశాలలో ముందుగా విద్యార్థులకు అటెండెన్స్ పెంపుదలపై కృషి చేశారు. తదనంతరం స్టడీ కార్నర్ మెటీరియల్ను తన మిత్రులతో కలిసి ఉచితంగా అందించారు. రత్నాపూర్ ప్రభుత్వ పాఠశాలలో 8వ తరగతి పూర్తి చేసుకున్న విద్యార్థులతో సమావేశం నిర్వహించి బేగంపేట ప్రభుత్వ పాఠశాలలో 9వ తరగతి చదువుతే, తన వంతుగా ట్రాన్స్పోర్ట్ కింద ఒక ట్రిప్ టాటా ఏసీ కి డబ్బులు ఉచితంగా ఇస్తానని హామీ ఇచ్చారు. ఇలా ప్రభుత్వ పాఠశాల విద్యార్థులను తమ విద్యార్థులుగా తీర్చిదిద్దడం లో తన వంతుగా కృషి చేస్తున్న ప్రధాన ఉపాధ్యాయులు మల్కా రాంకిషన్ రావును పలువురు గ్రామస్తులు అభినందిస్తున్నారు.

# 'ఖని' లో త్వరలో కళాభవన్ నిర్మాణం

**-రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్**

**సూర్య-గోదావరిఖని:**

కళాకారులకు పుట్టినిల్లు అయిన గోదావరిఖని ప్రాంతంలో అతి త్వరలో కళాభవన్ నిర్మాణం చేపట్టడం జరుగుతుందని రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాకూర్ తెలిపారు. ఈ మేరకు శనివారం రాత్రి పట్టణంలో తెలంగాణ ప్రభుత్వం భాషా సాంస్కృతిక శాఖ సౌజన్యంతో జరిగిన గోదావరి కళా సంఘాల సమాఖ్య 37వ వార్షికోత్సవానికి ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. ఈ సందర్భంగా ఎమ్మెల్యే మాట్లాడు తూ రామగుండం పారిశ్రామిక ప్రాంతం నుండి ఎంతోమంది కళాకారులు టీవీ, సినిమా రంగాల లోనే కాకుండా అంతర్జాతీయ స్థాయికి ఎదగడం గర్వకారణమని అన్నారు. గోదావరిఖని ప్రాంతం లో చాలా కాలంగా కళా సంఘాల సమాఖ్య కళాకారులు కళాభవన్ నిర్మాణం కోసం అడుగుతున్నారని, తప్పకుండా ఈ ప్రాంతంలో



ఒక మంచి కళాభవన్ నిర్మాణాన్ని తొందరలోనే చేపట్టడం జరుగుతుందని, అన్ని రకాల వసతులతో ఈ భవనం ఉంటుందని చెప్పారు. ఈ సందర్భంగా కళా రంగంలో విశిష్ట సేవలు అందించిన పలువురు కళాకారులను గోదావరి కళారత్న పురస్కారాలతో ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్ సన్మానించి సత్కరించారు. అదేవిధంగాఉత్సవాల్లో పాల్గొన్న కళాకారులందరికి ప్రశంసా పత్రాలను నిర్వాహకులు అందజేశారు. గోదావరి కళా సంఘాల సమాఖ్య అధ్యక్షులు కనకం రమణయ్య అధ్యక్షతన జరిగిన ఈ కార్యక్రమంలో మాజీ కార్పొరేటర్, కాంగ్రెస్ మున్సిపల్ కార్పొరేషన్ అధ్యక్షులు బొంతల రాజేష్, మాజీ కార్పొరేటర్ ఎండి.ముస్తఫా, సామాజిక సేవకులు మడిపల్లి మల్లేష్, సమాఖ్య పూర్వ అధ్యక్షులు ఈర్ల జాన్ సామ్యూల్, సమాఖ్య పూర్వ సంయుక్త కార్యదర్శి ఎస్.రాజేష్, సలహాదారులు కాసిపాక రాజమౌళి, సమాఖ్య ప్రధాన కార్యదర్శి మాదరి శ్రీనివాస్, బీరుక లక్ష్మణ్, సహాయ కార్యదర్శి గద్దల శశిభూషణ్, మేకప్ అంజన్న, నాగుల శ్రీనివాస్, వద్దేపల్లి సందీప్, సలిగంటి సంపత్, రేణిగుంట్ల రాజమౌళి, బోడకుంట వెంకట్రాజం, డాన్స్ మాస్టర్లు సర్వేశ్, దేవా, శివ, విష్ణు, జ్యోతిర్మై, వసుధ, రవికుమార్ తదితరులు పాల్గొన్నారు. ఈ కాళోత్సవాల్లో 300 మందికి పైగా కళాకారులు పాల్గొన్నారు.

# సింగరేణి జాబ్ మేళా లో 3029 మందికి ఉద్యోగ అవకాశాలు

**-సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్**

**సూర్య, సెంటినరీ కాలనీ**

సింగరేణి ఆధ్వర్యంలో రామగుండం -1 ఏరియా లో నిర్వహించిన జాబ్ మేళా లో 3029 మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించామని సిఅండ్ఎండి నేనావత్ బలరాం నాయక్, డైరెక్టర్లు కొప్పుల వెంకటేశ్వర్లు(పి అండ్ పి , పా), ఎల్.వి.సూర్యనారాయణ(ఆపరేషన్స్), డి.సత్యనారాయణ రావు(ఈఅండ్ఎం) తెలిపారు. ఆదివారం జరిగిన మెగా జాబ్ మేళా విజయవంతంగా జరిగిందని, ఈ జాబ్ మేళాలో మొత్తం 5100 మంది నిరుద్యోగ యువత పాల్గొన్నారని, అందులో 3029 మందికి ఉద్యోగ అవకాశాలు లభించాయన్నారు. ఈ జాబ్ మేళాలో 100 కి పైగా ప్రముఖ



కంపెనీలు పాల్గొని బ్యాంకింగ్, మార్కెటింగ్, ఫైనాన్స్, హెల్త్‌కేర్, ఐటీ, రిటైల్ తదితర రంగాల్లో ఉద్యోగ అవకాశాలను అందించాయని తెలిపారు. జాబ్ మేళా ను విజయవంతం చేసిన ప్రతి ఒక్కరికి వారు అభినందనలు తెలిపారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య ముత్తారం**



పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం ముత్తారం మండల కేంద్రంలోని ప్రభుత్వ పాఠశాల లో జరిగింది. 2008-2009 వ సంవత్సరంలో పదవ తరగతి చదివిన పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనంలో పూర్వ విద్యా ర్థులు, ఉపాధ్యాయులు ఒక చోటుకు చేరి వారి పాత జ్ఞాపకాలను గుర్తు చేసుకున్నారు. ఈ సందర్భంగా వారికి విద్యాబుద్ధులు నేర్పిన అలనాటి ఉపాధ్యాయులను శాలువాలు, మెమెంటో లతో ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో ఉపాధ్యాయులు సతీష్, కుమార్, లక్ష్మి, సునీత, ఉమా, సరస్వతి. విద్యార్థులు రాజశేఖర్, కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

## యాదవులకు ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు చేయాలి

**సూర్య ఓదెల**

రాష్ట్రంలో 16 శాతం జనాభా ఉన్న యాదవుల సంక్షేమాన్ని కాంగ్రెస్ ప్రభుత్వం గాలికి వదిలేసిందని జాతీయ యాదవ హక్కుల పోరాట సమితి అధ్యక్షుడు రాములు ఆరోపించారు. పెద్దపల్లి జిల్లాలో పర్యటించిన ఆయన ను యాదవ యూత్ రాష్ట్ర నాయకుడు పెగడ రమేష్ ఆధ్వర్యంలో ఘనంగా స్వాగతం పలికి పూలమాలలు శాలువాలతో సత్కరించారు. ఈదురుగాలు లతో కురిసిన వర్షానికి కరెంటు తీగలు తెగిపడి విద్యుత్ షాక్ తో 25 గొర్రెలు చనిపోయి ఆర్థికంగా నష్టపోయిన ఓదెల మండలం మడక గ్రామానికి చెందిన వేల్పుల రాజ కొమురయ్య కు 10 వేల పరిహారాన్ని అందజేశారు. అనంతరం మీడియాతో ఆయన మాట్లాడుతూ ఆరు గ్యారెంటీ లతో అధికారంలోకి వచ్చిన ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఎన్నికల సమయం లో యాదవులకు ఇచ్చిన హామీలను విస్మరించారని ఆరోపించారు. యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేయలేదని తెలిపారు. అలాగే నామినేటెడ్ పదవుల్లో యాదవులకు తీవ్ర అన్యాయం జరుగుతుందని పేర్కొన్నారు. ఎమ్మెల్సీ ఇతర కార్పొరేషన్ పదవుల కేటాయింపులో యాదవులను పట్టించు కోవడంలేదని, యాదవులను పట్టించుకోకపోతే త్వరలో జరగనున్న స్థానిక సంస్థల ఎన్నికల్లో కాంగ్రెస్ ప్రభుత్వానికి తగిన గుణపాఠం చెబుతా మని హెచ్చరించారు. వెంటనే యాదవ కార్పొరేషన్ ఏర్పాటు చేసి 5 వేల కోట్ల నిధులను కేటాయించాలని డిమాండ్ చేశారు.

## తెలంగాణ ఉద్యమకారులకు ఘన సన్మానం

**- తెలంగాణ ఉద్యమకారులు భారీగా తరలి రావాలని పిలుపు,**
**-ఉద్యమకారుల సంక్షేమానికి ప్రభుత్వం కృషి చేయాలని విజ్ఞప్తి**

**సూర్య ఓదెల**

ఓదెల మండల కేంద్రంలో విలేకరుల సమావేశం ఏర్పాటు చేసి మాట్లాడిన తెలంగాణ ఉద్యమకారుల ఫోరం జిల్లా అధ్యక్షులు గుండేటి ఐలయ్య యాద వ్ మాట్లాడుతూ ఈనెల 28 న బుధవారం రోజున పెద్దపల్లి జిల్లా కేంద్రం లో తెలంగాణ ఉద్యమకారులకు ఘనంగా సన్మానం కార్యక్రమాన్ని ఏర్పాటు చేశామని జిల్లాలో ఉన్న ప్రతి తెలంగాణ ఉద్యమ నాయకులు , నాయకు రాలు హాజరై విజయవంతం చేయాలని పిలుపునిచ్చారు ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథి గా మంత్రి శ్రీధర్ బాబు , శాసనసభ్యులు చింతకుంట విజయ రమణ రావు, రామగుండం శాసనసభ్యులు మక్కన్ సింగ్ రాజ్ ఠాకూర్ ,ధర్మపురి శాసనసభ్యులు లక్ష్మణ్ కుమార్ , చెన్నూరు శాసనస భ్యులు వివేక్ వెంకటస్వామి ,పార్లమెంట్ సభ్యులు గడ్డం వంశీకృష్ణ , తెలంగాణ ఉద్యమకారుల ఫోరం రాష్ట్ర అధ్యక్షులు డాక్టర్ చీమ శ్రీనివాస్ తదితర ప్రముఖులు హాజరవుతారని కావున జిల్లాలో ఉన్న ఉద్యమకారులు భారీగా తరలి వచ్చి తమ ఐక్యతను తెలియజేయమని కోరారు. జూన్ 2 న తెలంగాణ తెలంగాణ ఆవిర్భావ దినోత్సవం సందర్భంగా తెలంగాణ ఉద్యమకారులకు రాష్ట్ర ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి తీపి కబురు చెప్పాలని కోరారు. కార్యక్రమంలో ఉద్యమ నాయకులు ఆళ్ల శ్రీనివాస్ రెడ్డి , చర్లపల్లి సురేష్ గౌడ్ , పలకల నరసింహా రెడ్డి , నూతి శంకర్ ,కందుల అశోక్ ,పబ్బ తిరుపతి గౌడ్ , వేల్పుల కుమార్ , బూరుగుపల్లి పుల్లారెడ్డి , లక్ష్మయ్య తదితరులు పాల్గొన్నారు.

## పూర్వ విద్యార్థుల ఆత్మీయ సమ్మేళనం

**సూర్య వీర్నపల్లి**



వీర్నపల్లి మండల కేంద్రంలో 1992-1993 పదవ తరగతి మొదటి బ్యాచ్ మొదటి సారి పదవ తరగతి చదువుతున్న విద్యా ర్థులకు చదువు చెప్పిన ఉపాధ్యాయులు భూపతి, కృష్ణయ్య, మనోహరా చారి, ఆనందం, దేవరాజు 1992-1993 బ్యాచ్ పూర్వ విద్యార్థులు శాలువాతో ఆదివారం ఘనంగా సన్మానించారు. ఈ కార్యక్రమంలో గ్రామ పెద్దలు మాదుగుల మల్లేశం, గడ్డం దేవయ్య, దేశరాజు నారాయణ, అంజయ్య, ప్రకాష్, దేవానందం తదితరులు పాల్గొన్నారు.

### గత పాలకుల తప్పిదాల వల్ల

# కోట్ల రూపాయుల ప్రజాధనం వృథా అయ్యింది

- పారదర్శకంగా ఇందిరమ్మ ఇండ్ల లబ్ధిదారుల ఎంపిక
- బయో మైనింగ్ మిషన్ ఫెయిల్ కావడానికి కారణం ఎవరు
- సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి

**సూర్య కరీంనగర్**



గత పాలకుల తప్పిదాల వల్ల, నాణ్యతా ప్రమాణాలు పాటించక పోవడం వల్ల కోట్ల రూపాయల ప్రజాధనం వృథా అయ్యిందని దానికి పారదర్శ పాలన చేస్తున్న కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిందించడమేంటని సుడా చైర్మన్ కోమటిరెడ్డి నరేందర్ రెడ్డి మండిపడ్డారు.కరీంనగర్ కళలతో కళాకారులతో అభివృద్ధి సంక్షేమంతో కలకలలాడుతుందని పచ్చ కామెర్లోళ్లకు లోకమంతా పచ్చగానే కనిపిస్తోందని బిఆర్ఎస్ శాసనసభ్యులు గంగుల కమలాకర్,పాడి కౌశిక్ రెడ్డిలను మాజీ బిఆర్ఎస్ నాయకులను ఉద్దేశించి నరేందర్ రెడ్డి వ్యాఖ్యానించారు.ఇందిరమ్మ ఇండ్ల ఎంపిక పారదర్శకంగా అర్హులకు మాత్రమే ఇచ్చే విధంగా ఎవరి ప్రమేయం లేకుండా జరుగుతుందని అధికారులకు పూర్తి స్వేచ్ఛ ఇచ్చామని గత బిఆర్ఎస్ పాలనలో ఏపథకమైనా పింక్ చొక్కాలకు మాత్రమే వర్తించేదని నిజమైన అర్హులకు అన్యాయం జరిగిందని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.కేబుల్ బ్రిడ్జిపై డైనమిక్ లైటింగ్ కోసం ఆరు కోట్లు ఖర్చు పెట్టారని టెండర్ ప్రక్రియలో దాని భాధ్యత భద్రత మరచిపోవడం వల్ల వెలిగించిన నెల రోజుల్లోనే విలువైన సామగ్రి దొంగల పాలయ్యాయని దానికి కాంగ్రెస్ ప్రభుత్వాన్ని నిందించడమేంటని ప్రశ్నించారు. కోట్ల రూపాయల ప్రజా ధనం ఖర్చుపెట్టి ఐల్యాండ్లు సుందరీకరణ చేశారు కానీ నాణ్యతా ప్రమాణాలు పాటించకపోవడం వల్ల రెండు మూడు సంవత్సరాలలోపే ఎక్కడికక్కడ ఊడిపోతున్నాయని నరేందర్ రెడ్డి ఆవేదన వ్యక్తం చేశారు.స్మార్ట్ సిటీ నిధులు పదహారు కోట్లు ఖర్చు పెట్టి డంపు యార్డులో బయో మైనింగ్ మిషన్ ఏర్పాటు చేస్తే అది ఎందుకు పనికి రాకుండా పోయిందని దానికి భాధ్యత ఆనాటి బిఆర్ఎస్ పాలక వర్గానిది కేంద్ర ప్రభుత్వ నాయకులది కాదా అని ప్రశ్నించారు.బిఆర్ఎస్ నాయకుల వైఖరి దయ్యాలు వేదాలు వల్లించినట్లు ఉందని ఇంచార్జి మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి, ఉమ్మడి జిల్లా మంత్రులు దుద్దిళ్ల శ్రీధర్ బాబు, పొన్నం ప్రభాకర్ లు ఎప్పటికప్పుడు పర్యవేక్షిస్తున్నారని నరేందర్ రెడ్డి పేర్కొన్నారు.ఈ విలేకరుల సమావేశంలో దన్నసింగ్,జిడి రమేష్, కోడూరి రవీందర్ గౌడ్,బత్తిని చంద్రయ్య,మార్క రాజా గౌడ్,నదీమ్,సాయి కిరణ్ తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా వేణుగోపాలస్వామి వార్షికోత్సవ వేడుకలు

**సూర్య కొత్తపల్లి**

దుర్శెడ్ గ్రామంలోని శ్రీ వేణుగోపాల స్వామి వార్షికోత్సవం ఘనంగా నిర్వహించారు.ఈ కార్యక్రమంలో ఉదయం విశ్వక్సేన పుణ్యాహవాచనం మూలమంత్ర హవనం. స్వామివారికి ఫల పంచామృత అభిషేకం హారతి తీర్థ ప్రసాద వితరణ సాయంత్రం రుక్మిణి సత్యభామ సమేత శ్రీ వేణుగోపాల స్వామి వారి కల్యాణం వైభవంగా అర్చకులు చిగురాల మధుసూదనాచార్యులు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ భక్తులు, గ్రామ ప్రజలు పాల్గొన్నారు.

## పోయినది

సమస్త ప్రజలకు తెలియజేయునది ఏమనగా నా పేరు పొదల లక్ష్మి, భర్త పేరు: పొదిల కుమారస్వామి అను నేను పెద్దపల్లి పట్టణంలో అమర్ నగర్ ప్రాంతంలో నివాసం ఉంటున్నాను.తేదీ 10.04.2025 రోజున కిరాయి ఉంటున్న ఇంటి నుండి నా సొంత ఇంటికి సామాన్లు షిఫ్ట్ చేస్తున్న సందర్భంలో H0088125 నెంబర్ గల నా యొక్క పాస్ పోర్టు ఎక్కడనో పడిపోయింది. కావున పైన పేర్కొన్న నా యొక్క పాస్ పోర్టు ఎవరికైనా దొరికితే ఈ క్రింద పేర్కొన్న నా అడ్రస్ లో ఇవ్వగలరు

**శ్రీమతి పొదిల లక్ష్మి,**
**భర్త పేరు: పొదిల కుమారస్వామి,**
**అమర్ నగర్ పెద్దపల్లి.**
**సెల్ నెంబర్ 9849426266**

## గమనిక

క్లాసీఫైడ్ ప్రకటనలకు ప్రతిస్పందించే ముందు తగిన రీతిలో క్షుణ్ణంగా విచారించు కోవలసిందిగా పాఠకులకు సూచించడ మైనది. ప్రకటనదారు చెబుతున్న లేదా చేసుకుంటున్న క్లైములతో సూర్య దినపత్రికకు ఏ విధమయిన సంబంధం లేదు. పాఠకులు ఈ విషయాన్ని గమనించగలరు.

# అవగాహన లేకే హక్కులు కోల్పోతున్నాం

- సంచార ముస్లింలకు జాగృతం చెయ్యాలి - రాష్ట్ర అధ్యక్షులు షేర్ ఆలీ

**సూర్య కరీంనగర్**



తెలంగాణ రాష్ట్ర సంచార ముస్లిం తెగల సంఘం రాష్ట్ర అధ్యక్షుడు షేర్ ఆలీ ఆధ్వర్యంలో కరీంనగర్‌లో జరిగిన చర్చ కార్యక్రమంలో పలు అంశాల పైన వక్తలు చర్చించడం జరిగింది. ప్రత్యేక కార్పొరేషన్ ఏర్పాటు, బీసీ ఈ రిజర్వేషన్ల పైన, పలువురు మాట్లాడుతూ రాష్ట్రంలో 16 ఫైనాన్స్ కార్పొరేషన్‌లు ఏర్పాటు చేసిన సంచార ముస్లింలకు ప్రత్యేక కార్పొరేషన్ ప్రకటించకపోవడనికి గల కారణాలు ఏంటని కార్పొరేషన్ ఏర్పాటు కోసం భవిష్యత్ కార్యాచరణ ప్రణాళిక పైన సుదీర్ఘంగా చర్చించడం జరిగింది విద్య, ఉద్యోగాల్లో, రాజకీయాల్లో చాలా వెనకబడి పోవడానికి కారణాల పైన చర్చించడం జరిగింది సంచార ముస్లింలకు పొలిటికల్ రిజర్వేషన్లు ప్రత్యేకంగా కేటాయించి అర్హులైన వారికి గుర్తించిన నాడే కాస్త ఊరట కలిగించే అవకాశం ఉంటుందని అన్నారు. సంగ స్థాపకులు ఎండి షబ్బీర్ మాట్లాడుతూ..రిజర్వేషన్ల పైన అవగాహన లేకే హక్కులు కోల్పోతున్నాం అని అన్నారు.బీసీ ఈ ధ్రువీకరణ పత్రాలు అర్హులైన మా కంటే అధికంగా ఆర్థికంగా రాజకీయంగా బలమైన వారే పొందుతున్నారు, అర్హులైన మేము తీవ్రంగా నష్టపోతున్నాం, మన హక్కులు పోరాడితేనే పొందుతాం అని అన్నారు.నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అబ్దుర్రహమాన్ మాట్లాడుతూ సంచార ముస్లిం తెగల వెనుకబాటుకు మరో కారణం ఖాన్‌లు,పఠాన్‌లు,మొఘల్‌లు మా రిజర్వేషన్లు అక్రమంగా లబ్ధి పొందడం వల్ల సంచార ముస్లింలు తీవ్రంగా నష్టపోతున్నారని అన్నారు. కోశాధికారి ఎండి షాదుల్లా మాట్లాడుతూ ధన భలము, అధికార బలం ఉన్న వారుమన హక్కులు మనకు తెలియకుండా కొల్లగొడుతున్నారు మనకు అన్ని రంగాల్లో వెనక్కి నెట్టివేయబడుతున్నాం సంచార ముస్లింలు ఐక్యంగా ఉండి పోరాటాలు చేసినప్పుడే మన హక్కులు మన రిజర్వేషన్లు పొందగలుగుతారు అని అన్నారు. ఈ కార్యక్రమంలో రాష్ట్ర అధ్యక్షుడు షేర్ ఆలీ, సంగ స్థాపకులు ఎండి షబ్బీర్, యాకూబ్, ఉపాధ్యక్షుడు చాంద్ పాషా, పాషా భాయ్, కోశాధికారి ఎండి షాదుల్లా, కరీంనగర్ జిల్లా అధ్యక్షులు ఎండి దావూద్, నిజామాబాద్ జిల్లా అధ్యక్షులు అబ్దుర్రహమాన్, జగిత్యాల జిల్లా అధ్యక్షులు ఇబ్రాహీం, సిరిసిల్ల జిల్లా అధ్యక్షులు ఎండి హైదర్, పెద్దపల్లి జిల్లా అధ్యక్షులు ఎండి అజ్మత్, కరీంనగర్ జిల్లా ఉపాధ్యక్షులు సోహేల్, కోశాధికారి మలంగ్, టౌన్ ఉపాధ్యక్షులు ఎండి హైదర్, సభ్యులు యునుస్, నయిం పాల్గొన్నారు.

# ట్రైనీ ఎస్ఐపై చర్య తీసుకోవాలి

**సూర్య, హుజురాబాద్**



సైదాపూర్ పోలీస్ స్టేషన్‌లో ట్రైనీ ఎస్ఐగా పనిచేస్తున్న భార్గవ్‌పై చట్టరీత్యా చర్యలు తీసుకోవాలని సేవ్ ఇండియన్ కాన్స్టిట్యూషన్ వ్యవస్థాపక అధ్యక్షులు న్యాయవాది కొత్తూరు రమేష్ అన్నారు. ఆదివారం ఆయన మాట్లాడుతూ డ్రంక్ అండ్ డ్రైవ్ పరీక్ష సమయంలో ట్రైన్ ఎస్ఐ భార్గవ్ బత్తుల మహేందర్ పై దౌర్జన్యంగా దాడి చేసి గాయపరచాడని అన్నారు. ఎస్ఐ దౌర్జన్యం వల్ల మహేందర్ కర్ణభేరీలు పగిలిపోయాయని అన్నారు. వెంటనే పోలీస్ ఉన్నత అధికారులు సంఘటనపై సమగ్ర విచారణ జరిపి ట్రైనీ ఎస్ఐ భార్గవ్‌పై చర్య తీసుకోవాలని ఆయన అన్నారు. మహేందర్‌కు తగిన న్యాయం జరగకపోతే కోర్టుకు వెళ్లడం జరుగుతుందని ఆయన అన్నారు. ఈ సమావేశంలో యూత్ కాంగ్రెస్ హుజురాబాద్ నియోజకవర్గం అధ్యక్షులు చల్లూరి రాహుల్, దళిత సంఘం నాయకులు మొలుగు శ్రీనివాస్‌లు పాల్గొన్నారు.

# ఘనంగా హనుమాన్ శోభాయాత్ర

- భక్తిశ్రద్ధలతో స్వాగతం పలికిన మహిళలు గ్రామస్తులు

**సూర్య రామడుగు**



రామడుగు మండలం రాంచంద్రాపూర్ గ్రామంలో ఆదివారం హనుమాన్ మాలస్వాములు భక్తుల ఆధ్వర్యంలో హనుమాన్ శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా గ్రామంలో హనుమాన్ భక్తి పాటలతో డీజే సౌండ్‌తో గ్రామంలో ర్యాలీ చేపట్టి వీధి వీధిన శోభాయాత్ర ఘనంగా నిర్వహించారు. ఈ సందర్భంగా మహిళలు యువతులు గ్రామస్తులు హనుమాన్ శోభాయాత్రకు ఘనంగా స్వాగతం పలికి భక్తిశ్రద్ధలతో పూజలు నిర్వహించారు. ఈ కార్యక్రమంలో హనుమాన్ మాల స్వాములు భక్తులు మహిళలు గ్రామస్తులు పాల్గొన్నారు.

# హిందూ ఏక్తా యాత్ర విజయవంతం చేయాలి

**సూర్య గన్నేరువరం**



మండల కేంద్రంలో భారతీయ జనతా పార్టీ మండల అధ్యక్షుడు తిప్పర్తి నికేష్ ఆధ్వర్యంలో హిందూ ఏక్తా యాత్ర సన్నాహ సమావేశం నిర్వహించడం జరిగింది. ఈ సమావేశానికి అతిథిగా హిందూ ఏక్తాయాత్ర మండల ఇంచార్జ్ కరివేద మహిపాల్ రెడ్డి పాల్గొనడం జరిగింది. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ హిందూ ఏక్తా యాత్రకి హిందువులు అధిక సంఖ్యలో పాల్గొని కార్యక్రమం విజయవంతం చేయాలని పిలుపునివ్వడం జరిగింది. హిందువులపై, హిందూ ధర్మంపై జరుగుతున్న దాడులను తిప్పి కొట్టాలని హిందువుల ఐక్యతను చాటి చెప్పాలని తెలిపారు. ప్రతి గ్రామం నుండి హిందువులు తరలి రావాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో విలాసాగరం రామచెంద్రమ్, బండి తిరుపతి, కాంతల రాజీరెడ్డి, శ్రీనివాసరెడ్డి, కొలుపుల వేణు, చిగురు సంజీవ్, గూడూరి జగన్, అనుగల సతీష్, హనుమండ్ల రాజిరెడ్డి, సంగం రాజేందర్, ఏలేటి శేఖర్రెడ్డి, రవి, బుర్ర చెంద్ర శేఖర్, పేరం రాజ్కుమార్, దొగ్గల జగన్, సురేందర్ తదితరులు పాల్గొన్నారు.

# క్రీడలతోనే శరీర దృఢత్వం మానసిక ఉల్లాసం

- యువత క్రిడల వైపు మొగ్గు చూపాలి

**సూర్య గంగాధర**



యువతకు క్రిడలతో శరీరక దృఢత్వంతో పాటు మానసిక ఉల్లాసం కలుగుతుందని గంగాధర మాజీసర్పంచ్ వైద రామానుజం అన్నారు. గంగాధర మండల కేంద్రంలో క్రికెట్ అసోసియేషన్ ఆధ్వర్యంలో జరుగుతున్న సమ్మర్ క్యాంపులో బహుమతి ప్రధానోత్సవం సందర్బంగా మాట్లాడుతూ యువత డ్రగ్స్‌కు, మత్తు పదార్థాలకు అలవాటు పడుతున్నారని వాటికీ దూరంగా ఉండాలని అన్నారు. క్రీడల వైపు మొగ్గు చూపాలన్నారు. శారీరకంగా ఆరోగ్యంగా ఉంటారన్నారు. ఈ పోటీలలో కొడిమ్యాల జట్టు గెలుపొందగా ప్రైజ్‌లు స్పాన్సర్స్ చేసిన పులిచర్ల శశి కిరణ్‌తో కలిసి బహుమతులు ప్రదానం చేశారు. ఈకార్యక్రమంలో గంగాధర సింగల్ విండో డైరెక్టర్ జారతి సత్తయ్య, యువ నాయకులు ఠాగూర్, కోచ్ గంట విజయ్. కట్ల శ్రీనివాస్, ఉపేందర్, రామకృష్ణ, లవకుమార్, క్రీడాకారులు పాల్గొన్నారు.

# భక్తిశ్రద్ధలతో హనుమాన్ శోభాయాత్ర

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ మున్సిపల్ పరిధిలోని ఇప్పల నర్సింగాపూర్‌లో ఆదివారం హనుమాన్ దీక్ష స్వాముల ఆధ్వర్యంలో హనుమాన్ శోభయాత్ర భక్తిశ్రద్ధలతో వైభవంగా జరిగింది. ఈ సందర్భంగా ప్రజలు, భక్తులు ఆంజనేయస్వామికి ప్రత్యేక పూజలు నిర్వహించారు. స్వామివారి ఊరేగింపు సందర్భంగా ఆంజనేయ స్వామి మాలధారలు భక్తితో భజనలు చేశారు. ఆంజనేయ స్వామి తమను చల్లగా చూడాలని వేడుకున్నారు. ఈ కార్యక్రమంలో ఆంజనేయస్వామి మాల ధారలు, గురుస్వాములు తదితరులు పాల్గొన్నారు.

# భక్తులకు మెరుగైన వసతులు కల్పించడమే లక్ష్యంగా ఆలయాల అభివృద్ధి

**- ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ - ఆంజనేయ ఆలయ ఆవరణలో 31 లక్షలతో ప్రాకార గోడ, అర్చి నిర్మాణంకు శంకుస్థాపన**



సూర్య, వేములవాడ

వేములవాడ అర్బన్ మండలం అగ్రహారంలోని శ్రీ హనుమాన్ దేవాలయం ఆవరణలో 31 లక్షలతో ప్రాకార గోడ(సాలహారము), అర్చి నిర్మాణానికి ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ శంకుస్థాపన చేశారు. దీనికి జిల్లా కలెక్టర్ సందీప్ కుమార్ ఝ , జిల్లా గ్రంథాలయ చైర్మన్ నాగుల సత్యనారాయణ గౌడ్, సిరిసిల్ల నియోజక వర్గ ఇన్చార్జి కేకే మహేందర్ రెడ్డిలు హాజర య్యారు. ప్రభుత్వ విప్ మాట్లాడుతూ 31 లక్షలతో అంజన్న సన్నిధిలో ప్రాకార గోడ, అర్చీ నిర్మాణం కోసం శంకుస్థాపన చేయడం జరిగిందన్నారు. వేములవాడ రాజరాజేశ్వర దేవస్థానానికి వచ్చే భక్తులు అంజనేయ స్వామిని దర్శించుకోవడం ఆనవాయితీగా వస్తోందన్నారు. వేములవాడ రాజన్న ఆలయ అభివృద్ధి, పట్టణా భివృద్ధి, శ్రీ జోడఆంజనేయ స్వామి వారి అభి వృద్ధి చేసుకుంటూ ముందుకు పోతున్నాం అని, భక్తులకు మెరుగైన వసతులు కల్పించడం లక్ష్యంగా ఆలయాల అభివృద్ధి చేయడం జరుగుతోందని స్పష్టం చేశారు. అంజన్న ఆలయంలో భక్తుల సౌకర్యార్థం నూతన గ్రనేట్ వేయాలని నిర్ణయించడ%శీ% జరిగిందని, రానున్న రోజుల్లో దశలవారీగా ఆంజనేయ స్వామి వారి ఆలయం అభివృద్ధి చేయడం జరు గుతుందన్నారు. ఇటీవల నాంపల్లి శ్రీ లక్ష్మీనరసింహస్వామి కల్యాణ వెళ్ళినప్పుడు మూడు అంతస్తుల గోపురం కావాలని వారు కోరడం జరిగిందని, త్వరలోనే స్వామివారి సన్నిధిలో మూడంతస్తుల గోపురం నిర్మాణం చేసుకుందాం అని తెలిపారు. మామిడిపల్లి శ్రీ సీతారామ చంద్ర ఆలయ ఆవరణలో కళ్యాణ మండపం నిర్మించాలని నిర్ణయించడం జరిగిందని, రాష్ట్ర ప్రభుత్వం దేవాలయాల్లో మెరుగైన వసతులు కల్పించడం లక్ష్యంగా అన్ని ఆలయాలను అభివృద్ధి చేయడం జరుగుతుం దన్నారు. 150 పై చిలుకు కోట్లతో వేములవాడ ఆలయ పట్టణ అభివృద్ధి చేస్తున్నాం అని, ఇప్పటికే 47 కోట్లు జిల్లా కలెక్టర్ ఖాతాలో జమ కబడి ఉన్నాయని పేర్కొన్నారు. స్వామి వారి సన్నిధిలో అన్నదాన సత్రం, 76 కోట్లతో ఆలయాన్ని అభివృద్ధి చేయడం జరుగుతుందని, రాజన్న భక్తుల మనోభావాలకు అనుగుణంగా ఆలయం అభివృద్ధి చేస్తున్నాం అన్నారు. ప్రతి ఒక్కరి సలహాలు సూచనలు స్వీకరిస్తూ ముందుకు పోతున్నామనీ, శృంగేరి పీఠం వారు, పట్టణ ప్రముఖులు, వివిధ రాజకీయ పార్టీల వారు, పరిరక్షణ సమితి వారు చెప్పే సూచనలు సలహాలు స్వీకరిస్తున్నాం అని, అందరి అభిప్రాయాలను పరిగణలోకి తీసుకుని రాజన్న ఆలయాన్ని అభివృద్ధి చేస్తున్నామని స్పష్టం చేశారు.

# కొల్లమద్దిలో మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ఠ..

**- ముఖ్యఅతిథిగా హాజరైన మాజీ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్**

సూర్య, గంభీరావుపేట



గంభీరావుపేట మండలం కోళ్ల మద్ది గ్రామంలో యాదవ సంఘం ఆధ్వర్యంలో శ్రీ మల్లికార్జున స్వామి విగ్రహ ప్రతిష్ఠ వేడుకలు ఆదివారం ఘనంగా నిర్వహించారు. ఈ కార్యక్రమానికి ముఖ్యఅతిథిగా బిఆర్ఎస్ వర్కింగ్ ప్రెసిడెంట్ మాజీ మంత్రి ఎమ్మెల్యే కేటీఆర్ హాజరయ్యారు. మల్లికార్జున స్వామి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. అనంతరం యాదవ సంఘ సభ్యులు కేటీఆర్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు. అదే గ్రామంలోని పెద్దమ్మ దేవి ఆలయంలో ప్రత్యేక పూజలు చేసి మొక్కులు చెల్లించుకున్నారు. ముదిరాజ్ సంఘ సభ్యులు కేటీఆర్ ను శాలువాలతో ఘనంగా సన్మానించారు .మండలంలోని కొత్తపల్లె గ్రామంలో బిఆర్ఎస్ యూత్ నాయకుడు ఉన్నల వెంకటేష్ సోదరుడి వివాహం ఇటీవల కావడంతో నూతన వధూవరులను ఆశీర్వదించారు. దమ్మన్నపేట గ్రామానికి చెందిన బిఆర్ఎస్ నాయకుడు ఆరుట్ల రాజిరెడ్డి కూతురు వివాహం లింగన్నపేట ఫంక్షన్ హాల్లో జరగగా నూతన నూతన వధూవరులను ఆశీర్వదించారు. జగదాంబ తండాలో భూక్య శంకర్ కుమారుడు ప్రవీన్ వివాహానికి హాజరై నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలోన్యాప్స్ కాబ్ చైర్మన్ కొండూరు రవీందర్ రావు, బిఆర్ఎస్ జిల్లా అధ్యక్షుడు తోట ఆగయ్య బిఆర్ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు పాపగారి వెంకటస్వామి గౌడ్ సెస్ డైరెక్టర్ గౌరీనేని నారాయణరావు నాయకులు దయాకర్ రావు కొమిరిశెట్టి లక్ష్మణ్ గోగు లింగం యాదవ్ గంధ్యాడపు రాజు వెంకట్ యాదవ్ రత్నాకర్ పలువురు నాయకులు మాజీ ప్రజా ప్రతినిధులు పలు గ్రామాల కుల సంఘాల నాయకులు పాల్గొన్నారు.

# ప్రభుత్వం తరుపున అన్ని విధాల ఆదుకుంటాము

**- ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ -మృత్యు వాత పడ్డ గొర్రెలను పరిశీలించిన ప్రభుత్వ విప్**

సూర్య, ధర్మారం



ధర్మారం మండలంలో బొమ్మరెడ్డిపల్లి గ్రామంలో అస్వస్థకు గురై గత రెండు రోజులుగా శుక్ర వారం నుండి మృత్యువు వాత పడుతున్న గొర్రెలను ప్రభుత్వ విప్ అడ్లూరి లక్ష్మణ్ కుమార్ మండల వద్దకు వెళ్లి పరిశీలించారు అనంతరం జిల్లా పశువైద్యాధికారి మండల పశువైద్యాధికారులతో జరుగుతున్న ట్రీట్మెంట్ ను అడిగి తెలుసుకున్నారు. అనంతరం జిల్లా కలెక్టర్ తో జాయింట్ డైరెక్టర్ తో ఫోన్లో మాట్లాడి బాధితులకు తగిన ఆర్థిక సహాయం చేయాలని కోరారు నేటి వరకు 96 గొత్తెలు మృత్యువాత పడ్డాయి, మరో 20 గొర్రెలు తీవ్ర అస్వస్థకు గురై ప్రాణాపాయ స్థితిలో ఉన్నాయని గొర్రెల పెంపకం దారులు ఆందోళన చెందుతున్నారు, గొత్తెల కాపర్లు తెలిపిన వివరాల ప్రకారం.. గ్రామానికి చెందిన కొమ్ము కనకయ్య 18 కొమ్ము రాజేశం22, రేచవేని మల్లేశం18, సమ్మెడ కొమురయ్య19, దాడి నాగయ్య18,- ఇతర 1 గొత్తెలు, మృత్యువాత పడ్డాయని తెలిపారు పెద్ద గొర్రెపోతులు గొర్రెలు అన్నీ కలిపి 15 లక్షల రూపాయల విలువగల సొమ్మును కోల్పోయామని బాధితులు ఎమ్మెల్యేకి మొరపెట్టుకున్నారు.మిగతా ఉన్న గొర్ల కూడా ప్రమాదంలో ఉన్నట్టుగా ఆందోళన చెందుతున్న గొత్తెల గొర్రెలను ప్రభుత్వ వైద్యాధికారులు దగ్గరుండి ట్రీట్మెంట్ చేస్తున్నారు గొర్రెల కాపరులు,సుమారు 500 గొత్తెలను పెంపకం చేస్తున్నారు. ఈ సందర్భంగా లక్ష్మణ్ కుమార్ యాదవ సంఘం నాయకులు అండగా నిలబడ్డారు ప్రభుత్వపరంగా తొందరగా స్పందించి హామీ ఇచ్చినందుకు ధన్యవాదములు తెలిపిన యాదవ సంఘం జిల్లా అధ్యక్షులు మేకల మల్లేశం యాదవ్,గొర్రె కాపరుల సంక్షేమ సంఘం రాష్ట్ర ప్రధాన కార్యదర్శి మారం తిరుపతి యాదవ్,పెద్దపల్లి జిల్లా ప్రధాన కార్యదర్శి వేల్పుల నాగరాజు యాదవ్,రాష్ట్ర నాయకులు ఉడుత పర్వతాలు యాదవ్,గొర్రెల పెంపకం దారుల సంక్షేమ సంఘం మండల అధ్యక్షులు జంగ మహేందర్ యాదవ్,బసంత నగర్ సతీష్, బొమ్మరెడ్డిపల్లి గ్రామ అధ్యక్షులు రాదారపు లింగయ్య, గౌరవ అధ్యక్షులు సంధినేని కొమరయ్య,రేషవేణి మహేష్, సంకరి నర్సింగం, మదన్ మోహన్,ఆవుల కుమారస్వామి, యువ జన నాయకులు నాగరాజు,యాదవ సంఘం నాయకులు ఉండగా,ఈ కార్యక్రమంలో పాల్గొన్న మార్కెట్ కమిటీ చైర్మన్ రూప్ల నాయక్,మాజీ సర్పంచ్ తిరుపతి రెడ్డి, మార్కెట్ కమిటీ వైస్ చైర్మన్ అరిగే లింగయ్య, మాజీ ఎంపీపీ కొడారి అంజన్న,%ూవీజ% మాజీ చైర్మన్ కొత్త నరసిహులు,సొగల తిరుపతి, ఓరం చిరంజీవి, జనగామ తిరుపతి నర్సింగ్ తదితరులు పాల్గొన్నారు.

# సరస్వతి విగ్రహ మరమ్మతుకు విరాళం

**- స్పందించిన మానవతావాది సింహాచారి**

సూర్య, రామడుగు



రామడుగు మండల కేంద్రంలోనిజిల్లా పరిషత్ హై స్కూల్లో ప్రభుత్వ పాఠశాలలో సరస్వతి విగ్రహం ధ్వంసం అనే శీర్షిక సూర్య దినపత్రికలో ఆదివారం ప్రచురితం చేసింది. రామడుగు మండల కేంద్రానికి చెందిన శేఖల సింహాచారి మానవతా దృక్పథంతో విరాళం అందించారు.. విరాళం అందించిన సింహాచారిని రామడుగు శిక్షణ ఎస్ఐ సతీష్ శాలువా కప్పి ఘనంగా సన్మానించారు. ఈ వార్తను ప్రచురించిన సూర్య దినపత్రికకు ఆయన ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు.

సూర్య ఎఫెక్ట్

# ఉప్పల్ ఆర్వోబీని ఇంకెన్నాళ్లు సాగదీస్తారు?

- 10 ఏళ్లుగా సాగదీస్తుంటే ప్రజలకు ఏం సమాధానం చెబుతాం?
- వెంటనే పూర్తి చేయకపోతే నేనే జేసీబీతో కూల్చివేయిస్తా
- కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్
- కాంట్రాక్టర్, రైల్వే అధికారులపై కేంద్ర మంత్రి తీవ్ర ఆగ్రహం
- తీగలగుట్ట ఆర్వోబీ పనులను వేగవంతం చేయాలని అధికారులకు ఆదేశించిన కేంద్ర మంత్రి

సూర్య, కరీంనగర్ ప్రతినిధి



జమ్మికుంట ఉప్పల్ ఆర్వోబీ నిర్మాణ పనుల జాప్యంపై కేంద్ర హెూంశాఖ సహాయ మంత్రి బండి సంజయ్ కుమార్ మరోమారు తీవ్రస్థాయిలో ఆగ్రహం వ్యక్తం చేశారు.ఆదివారం కరీంనగర్ రైల్వే స్టేషన్ పనుల పరిశీలన సందర్భంగా సంబంధిత రైల్వే అధికారులను పిలిపించుకున్నారు. సదరు కాంట్రాక్టర్ తో ఫోన్ మాట్లాడి పనుల జాప్యంపై ఆగ్రహం వ్యక్తం చేశారు. "ఏం తమాషా చేస్తున్నారా? 2015లో ఉప్పల్ ఆర్వోబీ మంజూరైతే ఇప్పటి వరకు పూర్తి చేయకుండా నానుస్తారా? ఏమనుకుంటున్నారు? ఇప్పటి 3 ఎంపీ ఎన్నికలైపోయినయ్. ముగ్గురు ఎంపీలు మారారు. 100 మంది అధికారులు మారిపోయారు. కాంట్రాక్టర్లు కూడా మారుతున్నారు. కానీ ఆర్వోబీ మాత్రం పూర్తి చేయడం లేదు?"అని అసహనం వ్యక్తం చేశారు. "ఇప్పటి వరకు నాకు 3 సార్లు హామీ ఇచ్చి మాట తప్పారు. ప్రజలకు ఏం సమాధానం చెప్పాలి. ప్రజలు పడుతున్న ఇబ్బందులు మీకు పట్టవా? అసలేమనుకుంటున్నారు? ఏదైనా సమస్య ఉంటే ఎందుకు నా దృష్టికి తీసుకురావడం లేదు? మీ వల్ల ఆర్వోబీ ఎందుకు మంజూరు చేశామా? అనే భావన కలుగుతోంది? ఎప్పటిలోగా పూర్తి చేస్తారో చెప్పండి" అని ప్రశ్నించారు. అందుకు కాంట్రాక్టర్, అధికారులు బదులిస్తూ... "జూన్ నాటికి వన్ లైన్ పనులు పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకుంటాం"అని బదులిచ్చారు. వెంటనే కేంద్ర మంత్రి స్పందిస్తూ "ఇప్పటి వరకు 3 సార్లు నాకే మాట ఇచ్చి తప్పారు. ఇది మీకు చివరి వార్నింగ్. జూన్ నాటికి వన్ లైన్ పనులు పూర్తి చేయకపోతే నేనే అక్కడికి వస్తా. జేసీబీ తీసుకొచ్చి మొత్తం ఆర్వోబీని కూల్చివేయిస్తా. ఆలస్యం జరిగినందుకు అక్కడికి ప్రజలకు క్షమాపణ కోరతా. మీలో ఒక్కరికి కూడా వదిలిపెట్టను. మాట తప్పు కాంట్రాక్టర్ ను బ్లాక్ లిస్టులో పెడతా. బిల్లులు మంజూరు చేయకుండా చేస్తా. నిర్లక్ష్యం వహిస్తున్న అధికారులపై చర్యలు తీసుకుంటా"అని అల్టిమేటం జారీ చేశారు. తీగలగుట్టపల్లి ఆర్వోబీ పనులు నత్తనడకన కొనసాగుతుండటంపైనా కేంద్ర మంత్రి అసహనం వ్యక్తం చేశారు. సంబంధిత అధికారులను పిలిచి కారణాలను అడిగి తెలుసుకున్నారు. భూసేకరణ, విద్యుత్ స్తంభాల తరలింపు వల్లే జాప్యం జరుగుతోందన్న అధికారుల తీరుపైనా మంత్రి మండిపడ్డారు. "నేను వచ్చి అడిగినప్పుడల్లా ఇదే సమస్య చెబుతున్నారు. సమస్య వస్తే మా దృష్టికి ఎందుకు తీసుకురావడం లేదు? మేం వెంటనే పరిష్కరిస్తాం కదా? ఆరోజే చెప్పాను కదా? రాష్ట్ర ప్రభుత్వ అధికారులను పిలిచి మీ ముందే మాట్లాడినంచి కదా? ఇంకా పరిష్కారం కాకపోతే మళ్లీ నాకు ఎందుకు చెప్పలేదు?"అని ఆగ్రహం వ్యక్తం చేశారు. ఆర్వోబీ నిర్మాణానికి మంజూరైన నిధులతోపాటు అదనంగా మరో రూ.2 కోట్లు వెచ్చించి రోడ్లు, ఇతరత్రా సౌకర్యాలు కల్పిస్తున్న విషయాన్ని గుర్తు చేశారు. ఇకపై శరవేగంగా పనులు పూర్తి చేయాలని, నిర్ణీత గడువులోగా ఆర్వోబీ నిర్మాణం పూర్తి చేసి ప్రజలకు ఇబ్బంది లేకుండా చర్యలు తీసుకోవాలని ఆదేశించారు. మీడియా సమావేశం సందర్భంగా కేంద్ర మంత్రి ఈ అంశంపై మాట్లాడారు. "ఉప్పల్ ఆర్వోబీ పనుల జాప్యంపై కాంట్రాక్టర్, అధికారులను మందలించాం. జూన్ నాటికి ప్రజల రాకపోకలకు ఇబ్బంది లేకుండా వన్ లైన్ పనులను పూర్తి చేయాలని ఆదేశించాం."అని పేర్కొన్నారు. కరీంనగర్ నుండి తిరుపతి రైలు డైలీ సర్వీస్ సాధ్యాసాధ్యాలను రైల్వే శాఖ పరిశీలిస్తో ందన్నారు. వాస్తవాలు తెలియకుండా ఇష్టమొచ్చినట్లుగా కొందరు విమ ర్శలు చేస్తున్నారని అన్నారు. కరీంనగర్ నుండి జగిత్యాల జాతీయ రహదారి విస్తరణ పనులు మరో 3 నెలల్లో టెండర్లు ప్రారంభం కాబోతు న్నయని తెలిపారు. ఈ అంశంపై కేంద్ర మంత్రి గడ్కరీతోనూ ఇటీవల మాట్లాడాను అని తెలిపారు.

# మహానాడు ని విజయవంతం చేయండి

### -కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మానుక ప్రవీణ్ కుమార్



**సూర్య- కోరుట్ల**

ఈ నెల 27, 28 ,29 తేదీలలో కడప జిల్లాలో జరిగే మహానాడు కార్యక్ర మాన్ని విజయవంతం చేయాలని కోరుట్ల నియోజకవర్గ తెలుగుదేశం పార్టీ ఇంచార్జ్ మానుక ప్రవీణ్ కుమార్ పిలుపునిచ్చారు. ఆదివారంకోరుట్ల నియోజకవర్గంలోని మల్లాపూర్ మండలంలోని వివిధ గ్రామాలలో తెలుగుదేశం సభ్యత్వం కార్డులను పంపిణీ చేసి అనంతరం ఆయన మాట్లాడుతూ ఉమ్మడి రాష్ట్రంలో అధికారంలో ఉన్నప్పుడు చేపట్టిన ఎన్నో వివిధ ప్రజా సంక్షేమ కార్యక్రమాలు తెలంగాణ ప్రజలలో చిరస్థాయిగా నిలిచి అలాగే అవే సంక్షేమ కార్యక్రమాలు ఇప్పటికి కూడా రాష్ట్రం విభజించిన ,వచ్చిన కొత్త ముఖ్యమంత్రి కూడా అలాంటి సంక్షేమ కార్యక్ర మాలే చేపడుతున్నారు అలాంటి ఘనత కేవలం మన చంద్రబాబునాయుడు కే చెందుతుందని ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు .అలాగే ఇప్పుడు మన తెలంగాణలో హైదరా బాదులో ఐటీ రంగాన్ని నెలకొల్పి ఎంతో శ్రమించి కొన్ని లక్షల మందికి ఉద్యోగ అవకాశాలు కల్పించిన వ్యక్తి అని , ఇంటర్నేషనల్ ఎయిర్పోర్ట్ ప్లాన్ ప్రపంచ ప్రపంచంలోనే హైదరాబాద్ కి ఐదవ స్థానం వచ్చిన పట్టణమని అలాగే ఫ్లైఓవర్ బ్రిడ్జిలు ,బిజినెస్ స్కూల్స్ ,మెడికల్ ల్యాబ్స్, జన్మభూమి కార్యక్రమాలు ఇటువంటి కార్యక్రమాలు చేపట్టి తెలంగాణ ప్రజలలో చిరస్థాయిగా నిలిచిన పోయిన వ్యక్తిగా బాబు ఉన్నారని ప్రవీణ్ కుమార్ పేర్కొన్నారు. కడప జిల్లాలో మహానాడు కార్యక్రమాన్ని కోరుట్ల నియోజకవర్గంలో టిడిపి నాయకులు విజయవంతం చేయాలని ఆయన పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో నిజామాబాద్ పార్లమెంట్ కోరుట్ల నియోజకవర్గం తెలుగుదేశం పార్టీ హడ్వాక్ కమిటీ సభ్యులు మల్లాపూర్ మండల తెలుగుదేశం పార్టీ అధ్యక్షులు ఎండి సాదుల్లా ,మండల టిడిపి నాయకులు దామెర లక్ష్మారెడ్డి ,దామెర రాజలింగం, మునుగంటి నరసయ్య, ఏనుగు చినరాజు రెడ్డి, ముసుగు గంగారెడ్డి, కటకం శంకర్, నలువాల నగేష్, మామిడిపల్లి నరసయ్య, చిప్ప రాజశేఖర్ కోరుట్ల వే మండల టిడిపి నాయకులు కటకం మహదేవ్, గంగులు, రాజేందర్ తదితరులు పాల్గొన్నారు.

## ఉర్దూ భాషపై అవగాహన పెంపునకు ఐట క్యాంప్

**సూర్య కోరుట్ల ప్రతినిధి**



ఆల్ ఇండియా ఐడియల్ టీచర్స్ అసోసియేషన్ (ఐట) ఆధ్వర్యంలో సమ్మర్ సెలవులలో తెలుగు, ఇంగ్లీష్ మీడియం విద్యార్థుల కోసం ప్రత్యేక ఉర్దూ భాషా శిక్షణా శిబిరం ఏర్పాటు చేశారు. ఈ శిబిరం 20 రోజులపాటు ప్రతి రోజు సాయంత్రం 5 గంటల నుండి 6:30 గంటల వరకు నిర్వహిం చబడుతుందిఈ కార్యక్రమంలో సుమారు 40 నుండి 50 మంది విద్యార్థు లు పాల్గొన్నారు. పిల్లలకు ఉర్దూ చదవడం, రాయడం నేర్పించేలా ఈ శిక్షణా శిబిరం రూపొందించబడింది. ఈ సందర్భంగా ఆబిద్ అలీ ఖాన్ ఎడ్యుకేషన్ ట్రస్ట్ సియాసత్ దినపత్రిక ఆధ్వర్యంలో సీనియర్ రిపోర్టర్ సలీం ఫరూకీ “ఆసాన్ ఉర్దూ” పుస్తకాలను విద్యార్థులకు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమానికి ముఖ్య అతిథులుగా ఆంధ్రప్రభ కోరుట్ల ఆర్సి సీనియర్ జర్నలిస్టు మహమ్మద్ ముబీన్ హాజర య్యారు.ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ చిన్నతనంలోనే భాషలపై ఆసక్తి పెంపొందించుకోవడం ద్వారా విద్యార్థులు దేశంలోని వివిధ భాషల లో ప్రావీణ్యం సాధించవచ్చని తెలిపా రు. ఉర్దూ భాష భారతదేశంలో విస్తృతంగా మాట్లాడే భాషగా మాత్రమే కాకుండా చారిత్రక విషయాలు, ఇస్లామిక్ సాహిత్యం వంటి అనేక రంగాల లో గ్రంథాలుగా ఉంది అని పేర్కొన్నారు.అలాగే ఉర్దూ భాషకు కులం, మతం అనే భేదాలు ఉండవని, ఇది సామాజిక సమగ్రతకు సహకరి స్తుందని తెలిపారు. ఇలాంటి ఉచిత శిక్షణా శిబిరాలు పిల్లలకు భాషపై ఆసక్తిని పెంచి, సమాజంపై అవగాహ నను కలిగిస్తాయని వారు అభిప్రా యపడ్డారు. తల్లిదండ్రులు తమ పిల్లలను ఇలాంటి క్యాంపులకు ప్రోత్సహి ంచి భాగస్వామ్యం చేయాలన్నారు. ఈ శిబిరాన్ని ఉచితంగా నిర్వహిస్తున్న ఐట కోరుట్ల పట్టణ అధ్యక్షులు ఆసిఫ్ అలీ, ఐట జనరల్ సెక్రెటరీ ఫసి ఉద్దీన్ షకిల్, మోమిన్, హమీదుల్ల ఖాన్, సఫీ జైన్ ఉల్ ఆబిదిన్, ఆసిఫ్ ఖాన్, ఉపాధ్యాయురాలు ఆర్షియా సుల్తానా, నిర్వాహకులను ప్రత్యేకంగా ప్రశంసించారు. ఈ కార్యక్రమంలో మహమ్మద్ యూనుస్, తదితరులు పాల్గొన్నారు.

## నేటి నుండి జిల్లాలో టిబి ముక్త్ భారత్ అభియాన్

**సూర్య జగిత్యాల ప్రతినిధి**

టిబి ముక్త్ భారత్ అభియాన్ కార్యక్రమం క్రింద వంద రోజుల కార్యచరణ కార్యక్రమం సోమవారం నుండి జిల్లాలో జగిత్యాల రూరల్ మండలం పోరండ్ల, కోరుట్ల మండలంలోని ఐలాపూర్ గ్రామంలో నిర్వహించడం జరుగుతుందని జిల్లా ఉపవైద్యాధికారి డాక్టర్ ఎన్ శ్రీనివాస్ పేర్కొన్నారు. ఈ సందర్భంగా వారు మాట్లాడుతూ జిల్లాలో క్షయ వ్యాధికి గురి అయ్యేటువంటి అవకాశం ఉన్న వలనరబుల్ పాపులేషన్ ను గుర్తించి కార్యాచరణ ప్రణాళిక సిద్ధం చేశామని తెలిపారు. జిల్లాలోని 397 గ్రామాలలో ప్రతి ఒక్క గ్రామంలో క్షయ అనుమానితులను అక్కడే పరీక్షించి ఎక్స్రేలు కూడా నిర్వహించి ఫలితాలు వెంబటే తెలుపుతామన్నారు. వీరిలో ఎక్కువగా 60 సంవత్సరాల పైబడిన వృద్ధులు, పొగ త్రాగేవారు, ఆల్కహాల్ త్రాగడం,పొగాకు తినడం, డయాబెటిస్ ఉన్నటువంటి వారిని పరీక్షిస్తామని తెలిపారు. 100 రోజులలో అన్ని గ్రామాల వారందరినీ స్క్రీనింగ్ చేసి స్ఫూటం పరీక్షలు చేయడం, ఎక్స్రే లు తీసి టీబీ వ్యాధి గ్రస్తులను గుర్తించి చికిత్సలు అందిస్తామని తెలిపారు. ఒకవేళ నెగటివ్ వచ్చినట్లయితే టీబి ప్రివెంటివ్ థెరపి ద్వారా చికిత్స అందిస్తామని తెలిపారు. ఈ కార్యక్రమంలో వైద్యాధికారులు,తదితర సిబ్బంది పాల్గొన్నారు

## హిందు ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యత

### -హంపి పిఠదిపతి విద్యరణ్యభారతి స్వామి

**సూర్య ఇబ్రహీంపట్నం**



హిందు ధర్మ పరిరక్షణ ప్రతి ఒక్కరి భాధ్యత అని హంపి పిఠదిపతి విద్యరణ్యభారతి స్వామి అన్నారు. అదివారం జగిత్యాల జిల్లా ఇబ్రహీంపట్నం మండలంలోని వేములకుర్తి గ్రామంలోని పాలరేవు గోదావరి నది తిరం లోని వేములకుర్తి అలయకమిటీ ఆధ్వర్యంలో దాతల సహకారాన్ని తిసుకోని అలయ గర్భగుడి ముందు నుతన మండపం,అలయం లో అన్నపూర్ణ దేవి మాత నుతన విగ్రహం,ఎకశిల ద్వజస్థంబ పున ప్రతిష్ట కార్యక్రమాలు జరగగా హంపి పిఠదిపతి విరుపాక్ష భారతి స్వామి పారంభించి భక్తులకు పలు ప్రవచానాలు భోదించారు. హిందూ ధర్మం పరిక్ష కోసం ప్రతి ఒక్కరు కృషిచేస్తు అలాయలు అభివృద్ధి చేసుకోవలన్నారు. ప్రతి 12 సవత్సరాలకోసారి కుంబాభిషేకం చేసుకోని అలయాలు పరిరక్షించుకోవలన్నారు. అనతరం అలయం లో భక్తులకు ప్రసాధం పంపిణీ చేశారు. భక్తులు స్వామి వారీ దర్శనం చేసుకున్నారు. ఈకార్యక్రమంలో అర్చకులు చౌట్ పల్లి యజ్ఞ అర్చకులు కప్పగంతుల గంగప్రసాద్ దిక్షిత్, అలయ అర్చకులు మంత్రరాజం శ్రీనివాసచార్యులు, మంత్ర రాజం జానకి రామకృష్ణ చార్యులు, శివ కూమార్ శర్మ,శితి కంఠ శర్మ, రాజా గౌతమ్ శర్మ, గణేష్ శర్మ, అలయకమిటీ సభ్యులు,గ్రామస్తులు, భక్తులు తదితరులు పాల్గొన్నారు.

## శిక్షణతో మరింత నైపుణ్యత

**సూర్య, హుజురాబాద్ రూరల్**



శిక్షణతో మరింత నైపుణ్యత సాధించడం జరుగుతుందని, దీనివల్ల ఉద్యోగ సాధన సులభం అవుతుందనీ స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ కార్యక్రమంలో వక్తలు అభిప్రాయప డ్డారు. ఆదివారం హుజురాబాద్ మండలం సింగాపూర్ కిట్స్ ఇంజనీరింగ్ కళాశాలలో నేషనల్ క్యాండిడేట్ క్రాప్స్ అడ్వాన్స్ లీడర్ షిప్ క్యాంప్ సందర్భంగా ఎన్.సి.సి క్యాడేట్లకు స్కిల్ డెవలప్ మెంట్ శిక్షణ కార్యక్రమం క్యాంప్ కమాండెంట్ ల లెఫ్ట్ నెంట్ కలోనియల్ ఏకే జయంత ఆధ్వర్యంలో జరిగింది. ఈ సందర్భంగా కమ్యూనికేషన్స్ స్కిల్స్, గ్రూప్ డిస్కషన్, జస్ట్ ఎ మినిట్, టైం మేనేజ్ మెంట్, టీం వర్క్, క్రిటికల్ థింకింగ్ వంటి విషయాలలో టీం లీడర్ హర్లిమ్ కౌర్ శిక్షణ ఇచ్చారు. కళాశాల ఎన్. సి.సి అధికారి మేజర్ డాక్టర్ కె. రవీంద్రబాబు మాట్లాడుతూ శిక్షణ తీసుకుంటున్న క్యాడేట్లును ఏడు బృందాలుగా విభజించి బెంగళూరు నుంచి వచ్చిన శిక్షణ అధికారులచే వివిధ సాఫ్ట్ స్కిల్స్ నేర్పించారని అన్నారు. ఈ విషయాల్లో శిక్షణ ద్వారా క్యాడెట్లు ఉత్తమ టీం లీడర్లుగా ఎదుగుతారని అన్నారు. అన్యువల్ ట్రైనింగ్ క్యాంపును లెఫ్ట్ నెంట్ కలోనియల్ ఏకే జయంత ప్రారంభించారు. ఇందులో తెలంగాణలోని వివిధ జిల్లాల నుండి 300 మంది క్యాండిడేట్లు శిక్షణలో పాల్గొంటున్నారని అన్నారు. ఈ కార్యక్రమంలో ఎన్.సి.సి సుబేదార్ మేజర్ సాగర్ సింగ్, సుబేదార్ సూర్యప్రసాద్ తదితరులు పాల్గొన్నారు.

## నూతన గాయత్రి అర్బన్ బ్యాంకు ను ప్రారంభించిన ఎమ్మెల్యే మేడిపల్లి సత్యం

**సూర్య మల్యాల**



మల్యాల మండల కేంద్రంలో నూతనంగా ఏర్పాటు చేసిన గాయత్రి కో – ఆపరే టివ్ అర్బన్ బ్యాంకు ను చొప్పదండి శాసనసభ్యులు మేడిపల్లి సత్యం ఆదివా రం ప్రారంభించారు అలాగే మండల కేంద్రంలో మహాలక్ష్మి టింబర్ షాపును ప్రారంభించారు ఈ కార్యక్రమంలో మార్కెట్ కమిటీ చైర్మన్ బత్తిని మల్లేశ్వరి శ్రీనివాస్ గౌడ్ సింగిల్ విండో చైర్మన్ ముత్యాల రామలింగారెడ్డి మాజీ జెడ్పిటిసి లు కొండపలకల రామ్మోహన్ రావు దారం ఆదిరెడ్డి ,మాజీ సర్పంచ్ మిట్టపల్లి సుదర్శన్, యువజన,జిల్లా అధ్యక్షులు ముత్యంశంకర్ గౌడ్ ,మండల యువజన అధ్యక్షులు శనిగరపు తిరుపతి , మ్యాక లక్ష్మణ్ ,కంచర్ల లక్ష్మణాచారి, గుర్రం వెంకన్న , ముత్యాల నరసింహారెడ్డి ,సంత ప్రకాష్ రెడ్డి, నేరెళ్ల సతీష్ రెడ్డి ,తాటిపాముల జగదీశ్వర్, శ్రీనివాస్, బట్టు విజయ్ ,కోరేపు వెంకటేష్ ,కటుకూరి ప్రశాంత్, నాగులపేట సంజీవ్ కులకాని మారుతి కనకట్ల జలంధర్, ముదాం మల్లేశం మిలిటరీ శీను, నక్క అనిల్, గడి అనిల్, కటకం వినయ్, ఎండి మామ్, ప్రసాద్, బివి రమణ బండి రవి ,నల్లపు మల్లేశం, జాఫర్ తదితరులు పాల్గొన్నారు

## పెన్షనర్ల సమస్యలు పరిష్కరించాలి

### -టీ పెన్షనర్ల రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్

**సూర్య-కోరుట్ల**



పెన్షనర్ల సమస్యలు సత్వరం పరిష్కరిం చాలని తెలంగాణ పెన్షనర్స్ సెంట్రల్ అసోసియేషన్ రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ ప్రభుత్వంను కోరారు. ఆదివారం. కోరుట్ల పట్టణంలో తెలంగాణ పెన్షనర్స్ అసోసియేషన్ కోరుట్ల డివిజన్ శాఖ కార్యాలయంలో ఆ సంఘం అధ్యక్షుడు పబ్బా శివానందం ఆధ్వర్యంలో డివిజన్ స్థాయి పెన్షనర్స్ సమావేశం జరిగింది.ఈ సమావేశం లో ముఖ్య అతిథిగా రాష్ట్ర కార్యదర్శి హరి ఆశోక్ కుమార్ హాజరయ్యారు. ఈ సమావేశంలో డివిజన్ లోని పలువురు పెన్షనర్లు తమ ఇబ్బందులను వినిపించారు.ఈ సందర్భంగా హరి అశోక్ కుమార్ మాట్లాడుతూ రిటైర్మెంట్ పొంది పది మాసాలు దాటినా విరమణ ప్రయోజనాలు అందక పోవడంతో ఆర్థికంగా పలు అవస్థలు పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేశారు.పిల్లల వివాహాలు,ఇంటి నిర్మాణం తదితర అవసరాల కోసం సతమతమవుతున్న పరిస్థితి ఉందన్నారు. ఆరోగ్య పరిరక్షణ కోసం ఆరోగ్య కార్డులపై నగదు రహిత వైద్య సేవలు అందడం లేదని,పెండింగులో ఉన్న డి.ఏ.లతో పాటు పీఆర్సీ సత్వరం మంజూరు తదితర సమస్యల పరిష్కారానికి ప్రభుత్వం చొరవ చూపాలని కోరారు.ఈ సమావేశంలో టి.పి.సి.ఏ.జిల్లా ఉపాధ్యక్షుడు ఎం.డి.యాకూబ్, కోశాధికారి గౌరిశెట్టి విశ్వనాథం,కోరుట్ల డివిజన్ అధ్యక్షుడు పబ్బా శివానందం,కార్యదర్శి గంటేడి రాజ్ మోహన్, వర్కింగ్ ప్రెసిడెంట్ చిలుక గంగారాం,అసోసియేట్ అధ్యక్షుడు రాజేశ్వర్, కోశాధికారి ఎన్.లక్ష్మీ నారాయణ,ఉపాధ్యక్షుడు ఎం.డి .సైఫోద్దీన్,సంయుక్త కార్యదర్శి టి.రాజయ్య,కోరుట్ల,మేడి పల్లి,కథలాపూర్ మండలాల పెన్షనర్స్ ప్రతినిధులు పాల్గొన్నారు.

## పశ్చిమ జోన్ హిందూ ఏక్తాయాత్ర సన్నాహక సమావేశం

**సూర్య కరీంనగర్**



సోమవారం నిర్వహించే తిరంగా యాత్ర, ఈనెల 23 న నిర్వహించు హిందూ ఏక్తాయాత్ర పశ్చిమ జోన్ సన్నాహక సమావేశం ఆదివారం బిజెపి జిల్లా పార్టీ కార్యాలయంలో జాడి బాల్ రెడ్డి అధ్యక్షతన రాష్ట్ర ,జిల్లా, జోన్ ,శక్తి కేంద్రాల ఇన్చార్జీలు , భూత్ అధ్యక్షుల సమావేశం నిర్వహించారు. ఈ సమావేశానికి ఏక్తాయాత్ర జోన్ ఇంచార్జ్ వాసాల రమేష్ మాట్లాడుతూ సోమవారం పార్టీలకు అతీతంగా జరిగే తిరంగా ర్యాలీకి, మరియు ఈ నెల 22న నిర్వహించే హిందూ ఏక్తా యాత్రలో జోన్ నుండి అత్యధిక సంఖ్యలో బిజెపి కార్యకర్తలు ప్రజలు పాల్గొనేలా ఇంటింటికి వెళ్లి హిందూఏక్తా యాత్ర స్టిక్కర్లు అంటించి ప్రతి కుటుంబం హిందూ ఏక్తా యాత్రలో పాల్గొనాలని ప్రచారం నిర్వహించాలని, ఇటీవల కాశ్మీర్ లోయలోపహాల్గాంలో హిందువులనే ఉగ్రవాదులు దారుణ ంగా చంపడం వెనుక ముష్కరుల, పాకిస్తాన్ హస్తం ఉందని, హిందువు లంతా ఏక్తాయాత్రలో పాల్గొని హిందూ బలం చూపించాలని కోరారు.ఈ కార్యక్రమంలో బిజెపి నాయకులు నరహరి లక్ష్మారెడ్డి ,ఎన్నం ప్రకాష్, బండ రమణారెడ్డి, ధర్మారం వెంకటస్వామి, రెడ్డి శ్రీనివాస్ ,సుధాకర్ పటేల్, మామిడి రమేష్, ఉప్పరపల్లి శ్రీనివాస్, శానగొండ శ్రీనివాస్, పొన్నాల రాము, గంట్ల నరసింహారెడ్డి, పర్వతం మల్లేశం, యువ రమేష్, శీతల రమేష్, పుప్పాల ఆంజనేయులు, విష్ణువర్ధన్ రావు, నరేష్,రవి గోపాల్, శ్రీకాంత్, శక్తి కేంద్రం ఇంచార్జీలు ,బూత్ అధ్యక్షులు పాల్గొన్నారు.

# విద్యార్థి సమాజం పట్ల నిబద్ధతతో కాంగ్రెస్ ప్రభుత్వం

- రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణుగోపాల్ రావు
- సింగరేణి మెగా జాబ్ మేళాలో 3000 మందిని ఎంపిక చేసి ఉద్యోగ ఉత్తర్వులు అందజేత
- రామగుండం ఎమ్మెల్యే రాజ్ ఠాకూర్

**సూర్య-గోదావరిఖని:**

తెలంగాణ రాష్ట్రంలో నిరుద్యోగ యువత ఎదు ర్కొంటున్న కష్టాల గురించి కాంగ్రెస్ ప్రభుత్వా నికి, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డికి ఇంకా బాగా తెలుసునని, పౌర సేవకులకు రాజీవ్ గాంధీ సివిల్స్ అభయ హస్తం ద్వారా ఆర్థిక సహాయం అందించడం విద్యార్థి సమాజం పట్ల రాష్ట్ర ప్రభుత్వానికి ఉన్న నిబద్ధతను ప్రతిబింబిస్తుందని రాష్ట్ర ప్రభుత్వ సలహాదారులు హర్కర వేణు గోపాల్ రావు చెప్పుకొచ్చారు. ఈ మేరకు ఆదివారం పట్టణంలోని సింగరేణి జవహర్ లాల్ నెహ్రూ స్టేడియంలో జరిగిన "మెగా జాబ్ మేళా" కు ఆయన ముఖ్యఅతిథిగా హాజరై మాట్లాడారు. సింగరేణి సంస్థ నుంచి సివిల్స్ మెయిన్స్ ఉత్తీర్ణత సాధించిన ఒక్కొక్కరికి రూ.లక్ష ఆర్థిక సాయం అందించడం జరుగుతుందని చెప్పారు. బీహార్ వెనుకబడిన రాష్ట్రం అయినప్పటికీ ఎక్కువ ఐఏఎస్‌లు వస్తున్నారని, ఆ రాష్ట్రంలో సివిల్స్‌పై ప్రత్యేక శ్రద్ధ పెట్టడం వల్లే ఎక్కువ మంది ఐఏఎస్‌లు, ఐపీఎస్‌లు వస్తున్నారనే విషయాన్ని ప్రజా ప్రభుత్వం గుర్తించి చదువు కోసం ఆర్థిక సహాయం అందించడం జరుగుతుందని తెలి పారు. ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి, ఉప ముఖ్య మంత్రి మల్లు భట్టి విక్రమార్క, మంత్రి శ్రీధర్ బాబు, కాంగ్రెస్ పార్టీ ప్రభుత్వం ఆలోచించేది



యువత భవిష్యత్ కోసమేనని అన్నారు. సింగరేణి కార్మికులతో పాటు కాంట్రాక్ట్ కార్మికుల అవస రతలను కూడా గుర్తించి వారికి ఏం కావాలో తెలుసుకొని దానికి అనుగుణంగా తమ ప్రభు త్వం పని చేయడం జరుగుతుందని తెలిపారు. సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ బలరాం సింగరేణి కాలరీస్ అభివృద్ధి, కార్మికుల, వారి కుటుంబాల సంక్షేమం కోసం నిత్యం పరితపించే అధికారి ఉండడం సంతోషకరమని అన్నారు. రామగుండం శాసనసభ్యులు రాజ్ ఠాగూర్ మాట్లాడుతూ నిరుద్యోగ యువతకు ఉద్యోగ అవకాశాల కల్పనలో భాగంగా సింగరేణి సంస్థకు చెందిన రామగుండం ఏరియా-1, 2, 3 ఆధ్వర్యంలో మెగా జాబ్ మేళా ను ఎంతో ఘనంగా నిర్వహించటం జరిగిందని తెలిపారు. హైదరాబాదుకు చెందిన సుమారు 100 ప్రైవేటు కంపెనీలు పాల్గొనగా సుమారు 8000 వేలపై చిలుకు నిరుద్యోగులు పాల్గొనగా ఇందులో 3000 మందిని ఎంపిక చేసి ఉద్యోగ ఉత్తర్వు లను అందజేయడం జరిగిందని తెలిపారు. సింగరేణి సంస్థ చైర్మన్ అండ్ మేనేజింగ్ డైరెక్టర్ ఎన్.బలరాం మాట్లాడుతూ సింగరేణి సంస్థ ద్వారా మొదటిసారిగా నిరుద్యోగులకు ఉపాధి కల్పన కోసం తిలక్ నగర్ నందు స్కిల్ డెవలప్ మెంట్ సెంటర్ ద్వారా వివిధ కోర్సులను నిర్వ హించి 100 మందికి పైగా ఉద్యోగ, ఉపాధి అవకాశాలు కూడా ఇదివరకే కల్పించడం జరి గిందని తెలిపారు. అలాగే వోల్వో ఆపరేటర్ శిక్షణ ఇచ్చి మరో 150 మంది అభ్యర్థులకు ఉపాధి కల్పించడం జరిగిందని, దీనివలన సంస్థ లో పని చేసే ఉద్యోగులకే కాక పరిసర ప్రాంత, ప్రాభావిత గ్రామాల నిరుద్యోగులకు జీవనోపాధి అందించడం జరుగుతుందని చెప్పారు. అనంత రం ఇంటర్వ్యూ ఆధారంగా సెలక్ట్ అయిన వారికి ముఖ్య అతిథులు ఉద్యోగ ఉత్తర్వు పత్రాలను అందజేశారు. ఇంకా ఈ కార్యక్రమంలో సింగ రేణి కాలరీస్ డైరెక్టర్లు డి.సత్యనారాయణ రావు, కె.వెంకటేశ్వర్లు, గుర్తింపు సంఘం ప్రధాన కార్య దర్శి రాజ్ కుమార్, ఐఎన్ టీయుసి ఉపాధ్యక్షులు సదానందం, పెద్ది నర్సింహులు, సియంఓఏఐ జనరల్ సెక్రటరి రఘుపతి, ఆర్జీ-1, 2, 3 జీఎంలు డి.లలిత్ కుమార్, సుధాకర్ రావు, బండి వెంకటయ్య, ఎస్ఓటు జీఎం గోపాల్ సింగ్, డిజియం పర్సనల్ డి.కిరణ్ బాబు, నోబెల్ ఎడ్యుకేషన్ ఎంపవర్మెంట్ ప్రతినిధి సురేష్ తదితరులు పాల్గొన్నారు.



## శ్రీధర్ బాబు సహకారంతో పూర్తిస్థాయిలో వడ్ల కొనుగోలు

- మాజీ సర్పంచ్ తీగల

**సూర్య, సెంటినరీ కాలనీ**



రామగిరి మండలం నాగేపల్లి గ్రామంలో ఇటీవల తెలంగాణ రాష్ట్ర ఐటీ శాఖ మంత్రివర్యులు దుద్దిల్ల శ్రీధర్ బాబు సహకారంతో ఏర్పాటుచేసిన పీఏసీ ఎస్ ద్వారా వడ్ల కొనుగోలు పూర్తిస్థాయిలో జరి గిందని మాజీ సర్పంచ్ తీగల సమ్మయ్య తెలిపారు. ఈ కేంద్రం ఏర్పాటు బ్లాక్ కాంగ్రెస్ అధ్యక్షుడు తిరుపతి యాదవ్‌తో పాటు తన అభ్యర్థన మేరకు వడ్ల కొనుగోలు కేంద్రం ఏర్పాటు చేయడం జరిగిందన్నారు. రైతులకు ఒక గింజ తరుగు తీయకుండా రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా 1647.20 క్వింటాళ్ల వడ్ల కొనుగోలు చేయడం జరిగిందన్నారు సహకరిచి దుద్దిల్లా శ్రీధర్ బాబుకు, పెద్దపల్లి జిల్లా కలెక్టర్ కోయ కోయ శ్రీహర్షకు, పీఏ సిఎస్ అధ్యక్షులకు, సిబ్బందికి, రైతులకు, హమాలి సోదరులకు, భూమి యజమానులకు, నిర్వాహకులకు నాగేపల్లి గ్రామ కాంగ్రెస్ పార్టీ ప్రజల రైతుల తరపున ప్రత్యేక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్య క్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు తీగల సదయ్య, మాజీ సర్పంచ్ ఎరుకల బాబురావు, మాజీ సర్పంచ్ ఎల్లే రామ్మూర్తి, ఎండి చాంద్ పాషా,ఎర్రం శంకర్, వేగోళ్వ సంతోష్, నాడెం శ్రీను, గద్దల కుమార్ పాల్గొన్నారు

## పారిశుద్ధ్య పనులను పరిశీలించిన డివిజనల్ పంచాయతీ అధికారి

**సూర్య, సెంటినరీ కాలనీ**



కాళేశ్వరంలో జరుగుతున్న సరస్వతి పుష్కరాల్లో భాగంగా పారిశుద్ధ్య పను లను మంథని డివిజనల్ పంచాయతీ అధికారి కె.సతీష్ కుమార్ పరిశీలిం చారు. పారిశుద్ధ్య పనులను సక్రమంగా నిర్వహించాలని ఆయన సూచిం చారు. పారిశుద్ధ్యం పై నిర్లక్ష్యం వహించవద్దని అన్నారు. ఈ కార్యక్రమంలో ముత్తారం ఎంపీఓ సుధాటి గోవర్ధన్, ఓదెల ఎంపీఓ ఎండి.షబ్బీర్ పాషా, తదితరులు పాల్గొన్నారు.

## పచ్చిరొట్ట (జనుము / జీలుగు) సాగుతోనే భూసారం పెంపు

- పాలకుర్తి డిసిఎంఎస్ (పుట్నూర్) కేంద్రంలో విత్తనాలు సిద్ధం
- వ్యవసాయాధికారి బండి ప్రమోద్ కుమార్

**సూర్య, సెంటినరీ కాలనీ**



పచ్చిరొట్ట (జనుము / జీలుగు) సాగుతో నే భూసారం పెంపు అవుతుందని పాల కుర్తి వ్యవసాయాధి కారి బండి ప్రమోద్ కుమార్ తెలిపారు. పాలకుర్తి మండలంలో వివిధ రకాల పంటలను వ్యవసాయాధికారి బండి ప్రమోద్ కుమార్ పరిశీలించారు. వరి సాగు చేసే రైతులు విధిగా జనుము / జీలుగు సాగు చేసి భూమిలో కలిపి దున్నితే ఎరువుల పై అయ్యే వ్యయం సగం వరకు ఆదా చేసుకోవచ్చని, వరి సాగులో రైతులు రసాయన ఎరు వుల వాడకాన్ని తగ్గించి జనుము జీలుగు సాగి చేపట్టి పచ్చిరొట్ట విత్తనాలు వాడి అధిక దిగుబడులు సాధించవచ్చన్నారు.భూసారం తగ్గిందని ఏటా డీఏపీ, యూరియా వంటి రసాయనిక ఎరువులను వాడుతూ పోతే భూమి పనికిరాకుండా పోతుందని, పంట వేసే 45 రోజుల ముందు జీలుగ పచ్చి రొట్ట, పెసర, జనుము వంటి పంటలు సాగు చేసి వాటిని భూమిలో దున్న డం వల్ల మంచి సేంద్రియ ఎరువుగా మారుతుందన్నారు. రేపటి నుంచి డిసిఎంఎస్ కేంద్రం (పుట్నూర్)లో రాయితీపై జనుము, జీలుగు, పెసర విత్తనాలు అందుబాటులో ఉంటాయని, కావలసిన వారు తమ పాస్ బుక్ నకలు తీసుకొని డీసీఎంఎస్ కేంద్రంలో సంప్రదించగలరని తెలిపారు.

## సమ్మర్ ఫ్రీ గేమ్స్ ట్రైనింగ్ క్యాంపు సక్సెస్

**సూర్య, హుజురాబాద్**




పిల్లల్లో క్రీడా స్ఫూర్తిని పెంచి వారిలో నాయ కత్వ లక్షణాలు, స్నేహభావాన్ని పెంచేందుకు హుజురాబాద్ మున్సిపల్ కమిషనర్ కే. సమ్మయ్య ప్రత్యేక శ్రద్ధ తీసుకొని ఏర్పాటు చేసిన సమ్మర్ ఫ్రీ కోచింగ్ క్యాంపు సక్సెస్ అయ్యింది. ఈనెల ఒకటో తేదీ నుండి 31వ తేదీ వరకు హుజురాబాద్ పట్టణంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో ఉదయం 6 గంటల నుండి 8 గంటల వరకు బాల, బాలికలకు హాకీ, బాస్కెట్ బాల్, వాలీబాల్, కబడ్డీ, ఖో ఖో, ఫుట్ బాల్, కరాటే, క్యారం, చెస్, అథ్లెటిక్స్, డ్యాన్స్ విషయాలలో నిష్ణా తులైన వ్యాయామ ఉపాధ్యాయులు, కోచ్‌లు, కరాటే డాన్స్ మాస్టర్లు శిక్షణ ఇస్తున్నారు. ప్రతిరోజు ఉదయం పిల్లల ఆటపాటలతో, కేరింతలతో మైదా నమంతా సందడిగా మారింది. కాగా పిల్లలు ఆసక్తితో క్రీడలను నేర్చుకుం టుండగా వారికి ప్రోత్సాహం కలిగే విధంగా అల్పాహారం అందించడానికి పలువురు దాతలు కమిషనర్ ప్రోత్సాహంతో ముందుకు వచ్చారు. ప్రతిరోజు పిల్లలకు అరటి పండ్లతో పాటు ఉడికిన కోడిగుడ్డు అందిస్తున్నారు. దీంతో పిల్లలు రెండు గంటలసేపు నేర్చుకున్న, ఆడుకున్న ఆటలాలసటలు మరిచి పోతున్నారు. ప్రతిరోజు ఒక్కొక్కరు దాతలు ముందుకు వచ్చి పిల్లలను ప్రోత్సహించడానికి అల్పాహారాన్ని అందిస్తున్నారు. కాగా పిల్లలను ప్రోత్స హించేందుకు పాక సతీష్, కర్రీ నరసింహ స్వామి, సుధాకర్, గోవర్ధన్, శ్రీనివాస్ రెడ్డి, కొత్తూరు రమేష్, క్యాస ఉపేందర్, తదితర దాతలు ముందుకు వచ్చి పిల్లల క్రీడల అభివృద్ధికి సహాయపడుతున్నారు.



## శ్రీనివాస్ సస్పెన్షన్ తక్షణమే ఎత్తివేయాలి

**సూర్య, కరీంనగర్ టౌన్**



పురుమల్ల శ్రీనివాస్ సస్పెన్షన్ ఎత్తివేయాలనీ, ఇంచార్జ్‌గా యథాతథంగా కొనసాగించాలని కాంగ్రెస్ పార్టీ నాయకులు,ఆయన అభిమానులు కరీం నగర్ డిసిసి అధ్యక్షునికి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఈ సంద ర్భంగా వారు మాట్లాడుతూ పురుమల్ల శ్రీనివాస్‌ను సస్పెండ్ చేయడంతో కరీంనగర్‌లో కాంగ్రెస్ కార్యకర్తలకు వారి కోసం ఆలోచించే నాయకుడు లేకుండా.. చేసారని..కార్యకర్తల కోసం పోరాడే నాయకుడు వచ్చాడు అన్న సంతోషం లేకుండా, మాకోసం కష్టపడి మా కోసం గళం విప్పిన పురుమల్ల శ్రీనివాస్‌ని పార్టీ నుండి సస్పెండ్ చేయడం చాలా బాధాకరమే కాకుండా పార్టీని నమ్ముకుని ఉన్న కార్యకర్తలను అనుమానించినట్లే అని అన్నారు. కరీంనగర్ డిసిసి అధ్యక్షులు, మానకొండూరు శాసనసభ్యులు కవ్వంపల్లి సత్యనారాయ క్యాంపు ఆఫీసుకు పాదయాత్రతో పెద్ద యెత్తున బయలుదేరి వినతి పత్రం అందజేయడం జరిగింది.ఇట్టి కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ కార్యకర్తలు, యూత్ కాంగ్రెస్ నాయకులు, సభ్యులు, మహిళా కాంగ్రెస్ కార్యకర్తలు, పురుమల్ల శ్రీనివాస్ అభిమానులు పాల్గొనడం జరిగింది.

## వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ కార్యవర్గం ఏర్పాటు

**సూర్య, హుజురాబాద్**



హుజురాబాద్ పట్టణం లోని ప్రభుత్వ ఉన్నత పాఠశాల మైదానంలో వాకర్స్ వెల్ఫేర్ అసోసి యేషన్ ఎన్నికలు ఈనెల 18 వ తేది ఆదివారం జరిగి నూతన కార్యవర్గం ఏర్పడిందని వాకర్స్ వెల్ఫేర్ అసోసియేషన్ ఎన్నికల కమిటి తెలిపింది. అధ్యక్షులుగా కొమురవెల్లి హరిప్రసాద్, ఉపాధ్యక్షులుగా మండల యాదగిరి, కోశాధికారిగా చింత కుంట్ల శ్రీనివాస్ రెడ్డిలు ఏకగ్రీవంగా ఎన్నికయ్యారని వారు తెలిపారు. కాగా ఆదివారం మిగతా కార్యవర్గానికి ఎన్నికలు నిర్వహించగా ప్రధాన కార్య దర్శిగా ఎం.ఏ. మతిన్ మక్కపల్లి రమేష్ పై 21 ఓట్ల తేడాతో గెలుపొందా రని, సంయుక్త కార్యదర్శిగా కోట సంపత్ కుడికాల ప్రభాకర్ పై 16 కోట్ల మెజారిటీతో గెలుపొందారని వారు తెలిపారు.కార్యవర్గ సభ్యులుగా నలు గురు పోటీ చేయగా వారిలో ముషం రాజేంద్రం, కందల రమేష్, తేలు కుంట్ల వేణులు విజయం సాధించారని వారు తెలిపారు. ఎన్నికల ఫలితాల అనంతరం కార్యవర్గానికి ధ్రువీకరణ పత్రాలను ఎన్నికల కమిటి అందజేసిం ది. ఈ కార్యక్రమంలో ఎన్నికల కమిటి అధికారులు ఇలాసాగరం వీర స్వామి, సాదుల రవీందర్ బాబు,వేల్పుల రత్నం,పలకల ఈశ్వర్ రెడ్డి, పరాం కుశం కిరణ్ కుమార్,ఎడ్ల విజయ్ కుమార్,బండ కిషన్,సొల్లు సారయ్య, కొలిపాక సారయ్య,బండ రాజిరెడ్డి,కొండ సత్యం,టి. రమేష్,భారత ప్రభాకర్, భిక్షపతి, సమ్మయ్య, రాజ్ కుమార్, రాజేశం ప్రసాద్ పాల్గొన్నారు.

# హిందు ఏక్తా యాత్ర ను విజయవంతం చేయండి

## - బిజెపి జిల్లా అధికార ప్రతినిధి, సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డ్ సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర

**సూర్య కరీంనగర్ (శంకరపట్నం)**

హనుమాన్ జయంతి రోజున ప్రతి ఏటా హిందువుల సంఘటితశక్తి చాటి చెప్పేల నిర్వహిస్తున్న హిందూ ఏక్తా యాత్ర కు రాష్ట్రవ్యాప్తంగా ఎంతో గుర్తింపు , ప్రాధాన్యత ఉందని బిజెపి జిల్లా అధికార ప్రతినిధి , సెంట్రల్ ఫిలిం సెన్సార్ బోర్డు సభ్యులు బొంతల కళ్యాణ్ చంద్ర తెలిపారు. ఈనెల 22 కరీంనగర్లో జరిగే హిందూ ఏక్తా యాత్ర ప్రోగ్రాంకు సంబంధించి ఆదివారం రోజున బిజెపి శంకరపట్నం అధ్యక్షులు ఏనుగుల అనిల్ ఆధ్వర్యంలో సన్నాక సమావేశం జరిగింది. ఈ సమావేశానికి ముఖ్యఅతిథిగా హాజరైన ఆయన మాట్లాడుతూ హిందూ ఏక్తా యాత్ర నిర్వాహకులు ,కేంద్ర మంత్రివర్యులు, కరీంనగర్ పార్లమెంటు సభ్యులు బండి సంజయ్ కుమార్ ఆధ్వర్యంలో గత 13 సంవత్సరాలుగా ఏక్తా యాత్ర ప్రోగ్రాం విజయవంతంగా కొనసాగుతుందని తెలిపారు. ప్రతి ఏటా హనుమాన్ జయంతి రోజున హిందువుల సంఘటితశక్తి , స్వాభిమానాన్ని చాటేందుకు కొన్ని సంవత్సరాలుగా కరీంనగర్లో సాంప్రదాయంగా , వైభవంగా హిందూ ఏక్తా



యాత్రను బండి సంజయ్ కుమార్ నిర్వహిస్తున్నారని పేర్కొన్నారు. ఈనెల 22న హనుమాన్ జయంతి రోజున హిందూ ఏక్తాయాత్ర ను అత్యంత వైభవంగా నిర్వహించడానికి తగిన ఏర్పాట్లు జరుగుతున్నాయని, . కరీంనగర్ లోని వైశ్య భవన్ నుండి యాత్ర ప్రారంభమై, పట్టణంలోని పలు ప్రాంతాల మీదుగా కొనసాగుతుందని తెలిపారు. రాజకీయాలకతీతంగా ప్రజలు, హిందూ ధర్మం గురించి ఆలోచించే సమాజం, యువత స్వచ్ఛందంగా యాత్రకు హాజరుకావాలని కోరారు. శంకరపట్నం మండలం బిజెపి శ్రేణులందరూ హిందూ ఏక్తా యాత్రను విజయవంతం చేయడానికి తగిన కృషి చేయాలన్నారు. అనంతరం బిజెపి శ్రేణులు హిందూ ఏక్తా పోస్టర్లను , స్టిక్కర్లను ఆవిష్కరించి , పలు వాహనాలకు అతికించారు. ఇట్టి కార్యక్రమంలో బిజెపి జిల్లా ప్రధాన కార్యదర్శి మాడ వెంకటరెడ్డి, మాజీ ఎంపీపీ దొంగల రాములు, దాసరపు నరేందర్, కొయ్యడ అశోక్, రాచమల్ల శ్రీనివాస్, కనకం సాగర్, బిజిలి సారయ్య, నిమ్మిశెట్టి సంపత్, పోతునూరి రాజు, వడ్లకొండ రాజేందర్, బొజ్జ సాయి ప్రకాష్, గుండ్ల రాజు, తోట అనిల్, తిరుపతి, పొద్దుటూరు వెంకన్న తదితరులు పాల్గొన్నారు.

# ప్రతీ ఇంటి నుండి వచ్చేలా ప్రచారం చేయండి

## - హిందూ ఏక్తా యాత్ర మండల ఇంచార్జి ఏలేటి చంద్రారెడ్డి

**సూర్య తిమ్మాపూర్**

మే 22 న కరీంనగర్ లో నిర్వహించే హిందూ ఏక్తా యాత్ర విజయవంతం చేయడం కోసం ప్రతీ ఇంటి నుండి హాజరయ్యేలా ప్రచారం చేయాలని హిందూ ఏక్తా యాత్ర మండల ఇంచార్జి ఏలేటి చంద్రారెడ్డి పేర్కొన్నారు.బిజేపీ మండల శాఖ ఆధ్వర్యంలో



ఆదివారం సన్నాహక సమావేశం నిర్వహించారు. ఈ సందర్బంగా చంద్రారెడ్డి మాట్లాడుతూ కేంద్ర మంత్రి వర్యులు బండి సంజయ్ ఆధ్వర్యంలో ప్రతీ ఏటా నిర్వహించినట్లుగానే ఈ ఏడాది కూడా యాత్ర ను నిర్వహిస్తున్నట్లుగా తెలిపారు.తెలంగాణ రాష్ట్రం లో హిందువుల పై దాడులు జరుగుతున్నా కూడా ప్రభుత్వం పట్టించుకోవడం లేదని అన్నారు. కాశ్మీర్ లోని పహల్గామ్ లో హిందువుల మీద జరిగిన ఉగ్రవాదుల దాడుల విషయంలో మరోసారి జరగకుండా దేశంలోని హిందువులంతా ఐకమత్యంగా ఉంటూ కార్యక్రమాలు నిర్వహించుకోవాలని అన్నారు. ఈ సందర్భంగా గ్రామాల్లో ప్రచారం చేసేందుకు గోడ పత్రిక లను ఆవిష్కరించారు. మండల అధ్యక్షులు సుగుర్తి జగదీశ్వరాచారి,జిల్లా కార్యవర్గ సభ్యులు బుాట్ట శ్రీనివాస్,చింతం శ్రీనివాస్, మండల ప్రధాన కార్యదర్శి గొట్టిముక్కుల తిరుపతి రెడ్డి,ఉపాధ్యక్షులు తమ్మనివేని రాజు యాదవ్, కిసాన్ మోర్చా జిల్లా నాయకులు బోనాల మోహన్, వేల్పుల రవీందర్ యాదవ్, రామిడి మల్లారెడ్డి,బిజెవైఎం అధ్యక్షులు గడ్డం అరుణ్, దళిత మోర్చా అధ్యక్షులు ఎల్లాపల్లి స్వామి,కొయ్యడ శ్రీనివాస్ గౌడ్,బుార్ర శ్రీనివాస్ గౌడ్,గడ్డం శ్రీనివాస్ రెడ్డి,తొర్తి సంతోష్,వేల్పుల ఓదయ్య యాదవ్,కార్యకర్తలు ఉప్పులేటి జీవన్,బొద్దు అశోక్, పుట్ట ఓంకార్,రేగూరి సుగుణాకర్,జంగ సునీల్ రెడ్డి,కూన సంపత్,పాశం వెంకటయ్య,ప్రదీప్ రెడ్డి, అల్లెపు కుమార్,అందె శేఖర్,రామిడి మహేందర్ రెడ్డి,బండి అఖిల్,వీణవంక అంజయ్య,బుడిగె మహేష్,గుంటుక శ్రీనివాస్ తదితరులు కార్యక్రమంలో పాల్గొన్నారు.

# సీఎం సహాయ నిధి చెక్కుల పంపిణీ

**సూర్య కొత్తపల్లి**

కరీంనగర్ కార్పొరేషన్ 38వ డివిజన్ లోని ముగ్గురు లబ్ధిదారులకు మంజూరైన రెండు లక్షల రూపాయల విలువ గల సీఎం సహాయనిధి చెక్కులను మాజీ కార్పొరేటర్ కచ్చు రవి అందజేశారు. ఎమ్మెల్యే గంగుల కమలాకర్ సహకారంతో చెక్కులు మంజూరు అయ్యాయని ఆయన వివరించారు. విద్యానగర్ ఏరియాలో నిరుపేద చెందిన కొత్త వీరయ్య సంవత్సరం కాలంగా తీవ్ర అనారోగ్య సమస్యలతో బాధపడుతూ ఇంటికే పరిమితమయ్యారు. ఇంటి యజమాని మంచాన పడటంతో కుటుంబ పోషణ దినదిన గండంగా మారిందని, వైద్య చికిత్సకు సాయం అందించాలని వీరయ్య భార్య తెలియజేశారు వారి దీనస్థితిని అర్థం చేసుకున్న కచ్చు రవి ప్రత్యేక చొరవతో ఎమ్మెల్యేతో మాట్లాడి ఆరోగ్య చికిత్సకు సీఎం సహాయనిధి చెక్కు అందజేసి మానవత్వం చాటుకున్నారు. వీరయ్య ఆరోగ్య పరిస్థితిని అడిగి తెలుసుకుని కుటుంబ సభ్యులకు ఇంటి వద్దనే చెక్కును అందజేశారు. ప్రజల బాధలు,కష్టాలు తీర్చేందుకు అధికారం లేకపోయినప్పటికీ మంచి చేయాలనే తపన వారికి అండగా నిలవాలనే దృఢ సంకల్ప దీక్షతో చెక్కు మంజూరుకి కచ్చు రవి తీవ్ర కృషి చేశారు. మానవత్వంతో దాతలు పెద్ద మనసుతో ముందుకు వచ్చి వీరయ్య కుటుంబానికి అండగా నిలవాలని కచ్చు రవి విజ్ఞప్తి చేశారు. డివిజన్ ప్రజల సంక్షేమమే లక్ష్యంగా కచ్చు రవి అనునిత్యం కృషి



చేస్తున్నారు. శ్రీహరినగర్ చెందిన కళ్యాణం విజయకు, కురుమవాడ చెందిన పుల్ల రాజమల్లు కూతురికి వారి ఇళ్ల వద్దకు వెళ్లి చెక్కులను పంపిణీ చేశారు.

## వివాహ వేడుకలలో పాల్గొన్న ప్రముఖులు

**సూర్య చందుర్తి**

చందుర్తి మండల కేంద్రంలోని స్థానిక పురకరు క్షత్రియ కళ్యా ణ మండపంలో ఆదివారం రోజున జరిగిన నిజామాబాద్ జిల్లాలో విధులు నిర్వహిస్తున్న చందుర్తి మండల కేంద్రానికి చెందిన ఎస్సై చిర్రం తిరుపతి – రచన వివాహ వేడుకలలో ప్రభుత్వ విప్ వేములవాడ శాసనసభ్యులు ఆది శ్రీనివాస్, వేము లవాడ నియోజకవర్గం బిఆర్ఎస్ పార్టీ ఇంచార్జి చల్మెడ లక్ష్మీ నరసింహా రావు, బిజెపి పార్టీ వేములవాడ నియోజకవర్గ ఇన్చార్జ్ చెన్నమనేని వికాస్ రావు చందుర్తి మండల కేంద్రానికి చెందిన ప్రముఖులతో కలిసి నూతన వధూవరులను ఆశీర్వదించారు. ఈ కార్యక్రమంలో మండలానికి చెందిన ఆయా పార్టీల నాయకులు, కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

## కరీంనగర్ డైరీ ఆధ్వర్యంలో పుస్తె మట్టెల పంపిణి

**- పాలకేంద్రం చైర్మన్ జంగం స్వామి యాదవ్**

**సూర్య గంభీరావుపేట**

గంభీరావుపేట మండలం నర్మాల గ్రామానికి చెందిన జంగం రాజు– బాలమ ణి ల కుమార్తె శివాని వివాహానికి కరీంనగర్ పాల డైరీ ఆధ్వర్యంలో ఆదివారం పుస్తె మట్టెలు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో నర్మాల పాల కేంద్రం చెర్మన్ జంగం స్వామి యాదవ్, సభ్యులు కిషన్, ప్రకాష్, శ్రీహరి, లింగం, శ్రీను, నర్సింలు, అంజనేయులు, నర్సింలు, గోపాల్, శంకరయ్య, ప్రకాష్ రావు తదితరులు పాల్గొన్నారు.

## అందాల పోటీలపైన ఉన్న శ్రద్ధ ఆరు గ్యారంటీలపై లేదా?

**- కంచర్ల రవి గౌడ్**

**సూర్య సిరిసిల్ల టౌన్**

రాష్ట్ర ముఖ్యమంత్రి ఎన్నికల మేని ఫెస్టోలో ఇచ్చిన హామీలు అమలు చేయాలని భారత రాష్ట్ర సమితి రాష్ట్ర నాయకులు కంచర్ల రవి గౌడ్ డిమాండ్ చేశారు.తెలంగాణ భవన్లో ఏర్పాటు చేసిన విలేకర్ల సమావేశంలో మాట్లాడుతూ అయ్యా ముఖ్యమంత్రి ఎన్నికల ముందు ఆరు గ్యారంటీలతోపాటు 420 హామీలు చెప్పి గద్దెనెక్కి రాష్ట్రంలో ప్రతి ఒక్కరిని ఇబ్బందులకు గురి చేస్తున్నారని ఎలక్షన్లో ఇచ్చిన హామీలను నెరవేర్చక కాల యాపన చేస్తున్నారని అన్నారు. రాష్ట్ర ముఖ్యమంత్రికి అందాల పోటీలపై ఉన్న శ్రద్ధ రైతులపై లేదని ఆయన మండి పడ్డారు. వీటిపై ప్రధాన ప్రతి పక్షమైన బిఆర్ఎస్ నిలదీస్తుందని మీరు ఇచ్చిన ఆరు గ్యారంటీలు అమలు అయ్యేదాకా విడిచి పెట్టేదే లేదని రైతుల వద్ద తడిచిన ధాన్యాన్ని కొనుగోలు చేయాలని డిమాండ్ చేశారు.ఈ కార్యక్రమంలో జిల్లా నాయకులు మట్టే శ్రీనివాస్, కొడం వెంకటేష్, అప్రోచ్, అజ్జు, భానుకిరణ్, రాజు పాల్గొన్నారు.

## జీలుగా విత్తనాల కోసం అన్నదాతల ఎదురుచూపులు

**సూర్య గంభీరావుపేట**

వర్షాకాల సాగు కోసం అన్నదా తలు సన్నద్ధమ వుతున్నారు. జీలగ విత్తనాల కోసం పంపిణీ కేంద్రాల చుట్టూ అన్నదాతలు తిరుగుతున్నారు. డిమాండ్ కు తగినట్లుగా నిలువలు లేకపోవడంతో అన్నదాతలు ఆందోళనకు గురవుతున్నారు. గతంలో ఆగ్రోస్, ప్రాథమిక వ్యవసాయ సహకారాల సంఘాల ద్వారా జీలుగ విత్తనాలు అందించేది. ఇప్పుడు కాంగ్రెస్ ప్రభుత్వం మహిళా సంఘాల ద్వారా జీలుగ విత్తనాలు అన్నదాతలకు అందించటానికి ఏర్పాట్లు చేస్తున్నారు. జీలుగా విత్తనాల కోసం మండల వ్యవసాయ అధికారి సలావుద్దీన్ వివరణ కోరగా రెండు మూడు రోజుల్లో జీలుగా విత్తనాలు అందుబాటులోకి వస్తాయని తెలిపారు.

## సిరిసిల్లలో టొయోటా కార్ల షోరూం ప్రారంభోత్సవం

**సూర్య సిరిసిల్ల టౌన్**

సిరిసిల్ల జిల్లా కేంద్రంలో నూతనంగా టొయోట కార్ల షోరూం ప్రారంభించా రు. సిరిసిల్ల పట్టణంలోని చంద్రంపేట వద్ద టయోటా కార్ల షోరూంను సెస్ చైర్మన్ చిక్కాల రామారావు, బిఆర్ఎస్ రాష్ట్ర నాయకులు గూడూరు ప్రవీణ్లు ప్రారంభించారు. టొయోట సంబం ధించిన అన్ని రకాల కార్లు సరసమైన ధరలు సిరిసిల్లలో లభిస్తాయని అధి కృత డీలర్ తెలిపారు. ఈ కార్యక్రమంలో షోరూం సిబ్బంది, కస్టమర్లు పాల్గొన్నారు.

## సి సి రోడ్డు నిర్మాణానికి భూమి పూజ

**సూర్య చందుర్తి**

చందుర్తి మండలం దేవుని తండా గ్రామములో సిసి రోడ్డు నిర్మాణానికి కాంగ్రెస్ పార్టీ నాయకులు ఆదివారం భూమి పూజ చేశారు. ఈ సందర్భంగా కాంగ్రెస్ పార్టీ నాయకులు మాట్లాడుతూ వేములవాడ శాసనసభ్యులు ప్రభుత్వ విప్ ఆది శ్రీనివాస్ నిధులు మంజూరు చేయాగ నిర్మాణ మొదలు పెట్టినట్లు తెలిపారు. ఈ కార్యక్రమంలో అజ్మీర గణేష్, సునావత్ బిక్కు భానోత్, తేజ, సునవత్ రవి, అజ్మేరా తిరుపతి, సునావత్ లక్ష్మణ్, అజ్మీరా బోజ్యా, అజ్మీర గంగారాం, బానోత్ మహేష్ తదితరులు పాల్గొన్నారు